
నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 25, జూన్ 2025 16 పేజీలు




## రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించాలి

### రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు

నల్గొండ ప్రతినిధి, ప్రభాతవార్త, జూన్ 24

భూభారతి లో భాగంగా నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల పరిష్కారం, టిబిముక్త్ భారత్ కింద టిబి,(క్షయ)

2వ పేజీలో..



## రూ. 9 వేల కోట్లు రైతుల ఖాతాల్లో ..

# జమ

- వరి దిగుబడిలో అగ్రగామిగా నిలిచిన తెలంగాణ
- రైతులకు ఇచ్చిన హామీ నిలుపుకున్న ప్రభుత్వం
- రూ.20,617 కోట్ల రుణమాఫీ

### రైతులతో ముఖాముఖి కార్యక్రమంలో సిఎం రేవంత్‌రెడ్డి


2 లో..

# తేలిన లెక్క

గుండాల, ప్రభాతవార్త :

భూ సమస్యలకు చెక్కు పెట్టాలని బ్రోకర్ లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పచ్చజెండా ఊపిన భూభారతి చట్టం అమలులో భాగంగా నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ప్రజల నుంచి విశేష స్పందన లభించింది .భూభారతిచట్టం అమలులో భాగంగా ఈనెల 3 నుంచి 20 వరకు గ్రామాల్లో నిహ్వించిన రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను మండల స్థాయిలోనే కేటగిరి వారిగా విభజించే పనిలో అధికార యంత్రం

- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 1,01,605 దరఖాస్తులు
- పరిశీలన ప్రారంభించిన అధికారులు
- కేటగిరీవారీగా విభజన
- తహసీల్దార్, ఆర్డీఓ, కలెక్టర్ స్థాయిలో క్షేత్రస్థాయి పరిశీలన
- రెవెన్యూ చిక్కు ముడులు వీడేనా
- ఆశలన్నీ భూభారతి అర్జీలపైనే



2వ పేజీలో..

# డ్రంకెన్ డ్రైవ్‌పై..ఉక్కుపాదం

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

రోడ్డు ప్రమాదాల నివారణపై పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి సారించింది. రాత్రి వేళల్లో జాతీయ రహదారిపై పెట్రోలింగ్ నిర్వహించడంతోపాటు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. మండలాల్లో వాహనాల తనిఖీలు నిత్యం చేస్తున్నారు. ఒకవైపు పోలీస్ విధులను నిర్వహిస్తూనే మరోవైపు సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తూ డ్రగ్స్ నిర్మూలనకు అన్ని రకాల చర్యలను పోలీస్ శాఖ తీసుకుంటుంది. ఎక్కడ శాంతిభద్రతల సమస్య ఉంటుందో అక్కడ పోలీస్ శాఖ తమవంతు బాధ్యతలను నిర్వర్తిస్తూ ప్రశాంత వాతావరణం ఏర్పడేందుకు కృషి చేస్తుంది. సామాజిక సేవా కార్యక్రమాల్లో కూడా తమ వంతు పాత్ర నిర్వహిస్తుంది. లైసెన్సులు లేకుండా వాహనాలను నడిపే వారిని పట్టుకుని ఫైన్ విధిస్తున్న సంగతి తెలిసిందే. మైనర్లు వాహనాలు నడపకుండా కూడా అత్యంత జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ప్రత్యేక తనిఖీల డ్రైవ్స్ నిర్వహిస్తున్నారు.




- తనిఖీలు ముమ్మరం చేసిన పోలీసులు
- తాగి నడిపితే జరిమానా, జైలు శిక్ష అవగాహన కల్పిస్తున్న పోలీస్ శాఖ
- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పోలీస్ స్టేషన్లకు అత్యాధునిక బ్రీత్ ఎనలైజర్లు పంపిణీ
- మద్యం మత్తులో యువత వాహనాలు నడపవద్దని సూచన

ప్రమాదాల నివారణకు పోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యలు అద్భుతమని చెప్పక తప్పదు. ఈ క్రమంలోనే డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా పోలీసులు ముమ్మరం చేశారు. తాగి వాహనాలను నడిపే వారిని పట్టుకుని జరిమానా విధించడంతోపాటు జైలు శిక్ష అనుభవించేలా చర్యలు తీసుకుంటున్నారు. తాగి వాహనాలు నడిపితే జరిగే నష్టాలు అంతా ఇంతా కాదు. తాగి వాహనాలు నడుపుతూ ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నందున పోలీస్ శాఖ మరింత అప్రమత్తమై డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు గ్రామస్థాయిలో సైతం నిర్వహిస్తున్నారు. మద్యం మత్తులో వాహనాలు నడిపే వారిపై ఉక్కు పాదం మోపుతున్నారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు అవగాహన సదస్సులు నిర్వహిస్తూ డ్రంకెన్ డ్రైవ్ తో జరిగే నష్టాలను వివరిస్తూ అందరిని చైతన్య పరుస్తున్నారు. మద్యం మత్తులో నిరక్ష్యంగా వాహనాలను నడుపుతున్న వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తున్నారు. సూర్యాపేట జిల్లాలో 23 మండలాలు ఉన్నాయి. ఆయా మండలాల పరిధిలోని గ్రామాలలో తనిఖీలు నిర్వహిస్తూ డ్రంకెన్ డ్రైవ్ టెస్టులు

2 లో..

## డ్రంకెన్ డ్రైవ్‌పై ఉక్కు పాదం

**(మొదటి పేజీ తరువాయి..)**

చేస్తున్నారు. పట్టుబడిన వారికి జరిమానా తో పాటు జైలు శిక్ష పడేలా చర్యలు తీసుకుంటున్నారు. జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లకు ఇటీవల కాలంలో అత్యధిక బ్రీత్ ఎనలైజర్లు పంపిణీ చేశారు. ఈ ఎనలైజర్లు తో తనిఖీలు మరింత ముమ్మరమయ్యాయి. నల్లగొండ జిల్లాలోని 31 మండలాల పోలీస్ స్టేషన్ల పరిధిలో, యాదాద్రి భువనగిరి జిల్లాలోని 17 పోలీస్ స్టేషన్ల పరిధిలో డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నారు. సూర్యాపేట జిల్లాలో 2023 సంవత్సరంలో 22,875 డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదయ్యాయి. పదిమందికి జైలు శిక్ష కూడా పడింది. 2024లో 12,940 కేసులు నమోదు కాగా 15 మందికి జైలు శిక్ష పడింది. 2025 లో జూన్ 22 వరకు 7500 కేసులు నమోదు కాగా 30 మందికి జైలు శిక్ష పడింది. విస్తృత తనిఖీల నేపథ్యంలో కేసుల నమోదు సంఖ్య తగ్గుతుంది.

ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా పటిష్టంగా తనిఖీలు నిర్వహిస్తూ మద్యం మత్తులో వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటూ ప్రమాదాల బారిన పడకుండా పోలీస్ శాఖ చర్యలు తీసుకుంటుంది. ముఖ్యంగా యువత ఎక్కువ శాతం మద్యం సేవించి వాహనాలను నడుపుతున్నారు. దీంతో పోలీస్ శాఖ అధికారులు యువతకు పలు సూచనలు సలహాలు ఇస్తూ మద్యం సేవించి వాహనాలు నడపవద్దని అంటున్నారు. తల్లిదండ్రులకు, పిల్లలకు కౌన్సిలింగ్ కూడా ఇస్తున్నారు. అయినప్పటికీ యువత మారకపోవడంతో మరింత కట్టుదిట్టమైన చర్యలను పోలీస్ శాఖ తీసుకుంటుంది. బ్రీత్ ఎనలైజర్లతో టెస్టులు నిర్వహించి పాయింట్ల ఆధారంగా జరిమానాలు విధిస్తున్నారు. 200 పాయింట్లు దాటితే జైలు శిక్ష తప్పదు. 50 నుంచి 100 పాయింట్లు వరకు వెయ్యి రూపాయలు జరిమానా విధిస్తారు. వంద నుంచి 200 పాయింట్లు వస్తే 2000 రూపాయలు జరిమానా విధిస్తారు. 200 మా ఇంట్లో దాటితే జైలు శిక్ష సైతం పడుతుంది. అందుకే మద్యం సేవించి వాహనాలు నడపవద్దని పోలీస్ శాఖ సూచిస్తుంది. నిఘా మరింత పెంచారు.

డ్రంకెన్ డ్రైవ్ పై ఫోకస్ పెట్టారు. తాగి వాహనాలు నడిపితే ప్రమాదాలు చోటు చేసుకున్నప్పుడు ఇతరులు కూడా ప్రమాదాల బారిన పడాల్సిన పరిస్థితి నెలకొంటుంది. ఈ నేపథ్యంలో విద్యాసంస్థల్లో కూడా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సెమినార్లు, సమావేశాలు నిర్వహిస్తూ విద్యార్థులను చైతన్య పరుస్తున్నారు. తాగి వాహనాలు నడిపితే జరిగే నష్టాలు ప్రజలకు వివరించాలని సూచిస్తున్నారు. అదేవిధంగా డ్రగ్స్ కు బానిసలు అయితే వచ్చే అనర్థాలను తెలియజేస్తున్నారు.

దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉన్నందున మద్యానికి, డ్రగ్స్ కు బానిసలు కావద్దని పేర్కొంటున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 నియోజకవర్గాలలో 71 మండలాలు ఉన్నాయి. మండల పోలీస్ స్టేషన్లో పరిధితోపాటు పట్టణ కేంద్రాల్లో పోలీస్ స్టేషన్ల పరిధిలో కూడా డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. తనిఖీలు ముమ్మరం చేస్తుండడంతో కేసుల నమోదు తగ్గుముఖం పట్టాయి.

## తేలిన లెక్క

**(మొదటి పేజీ తరువాయి..)**

నిమగ్నమైనది .రెవెన్యూ సదస్సుల్లో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రైతులు వివిధ సమస్యలపై 1,01,605 దరఖాస్తులు సమర్పించారు. యాదాద్రి జిల్లాలో 14,328, నల్గొండ జిల్లాలో 42 వేల 534 ,సూర్యాపేట జిల్లాలో 44741 చొప్పున రెవిన్యూ సదస్సులో రైతుల నుంచి అధికారులకు ఆర్జీలు అందాయి.

దాదాపు 15 రకాసమస్యలపై దరఖాస్తులు వచ్చాయి. శుక్రవారంతోరెవెన్యూ సదస్సులు ముగియడంతో అధికారులుదరఖాస్తుల పరిశీలన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మొత్తం 1,136 రెవెన్యూగ్రామాల్లో నిర్వహించిన భూ భారతి గ్రామ సభల్లో 1,01,605 దరఖాస్తులు వచ్చాయి. రెవిన్యూ సదస్సుల్లో అధ్యికంగా మిస్సింగ్ సర్వే నంబర్లు, ఫౌతితో పాటు అసైన్డ్‌భూముల సమస్యలు, పెండింగ్‌మ్యుటేషన్పైనే దరఖాస్తులుఅధికంగా వచ్చాయి.గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణితో పెద్ద ఎత్తుభూ సమస్యలు పేరుకుపోయాయి.

20వ తేదీ వరకు అన్ని రెవెన్యూ గ్రామాల్లోతహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్ల ఆధ్వర్యంలోరెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యలపై ప్రజల నుంచి ఆర్జీలు స్వీకరించి కేటగిరీల వారీగా దరఖాస్తు విభజన చేసి తాసిల్దార్, ఆర్డీవో ,కలెక్టర్ స్థాయిలో పరిష్కరించే దరఖాస్తులను వేరువేరుగా విభజన చేస్తున్నారు.ఆయా స్థాయిలో పరిష్కారంచిన్న చిన్న సమస్యలకు మండలస్థాయిలోనే తసీల్దార్ నేతృత్వంలో పరిష్కరించి వెంటనే ఆన్ లైన్‌లో నమోదు చేయనున్నారు. ఆర్డీఓ స్థాయిలోమ్యూటేషన్, ఫౌతిలను పరిష్కరిస్తారు. పెద్ద సస్యలు ఉంటే కలెక్టర్ స్థాయిలో పరిష్కరించాల్సి ఉంటుంది. కలెక్టర్ స్థాయిలో కాని వాటిని సీసీఎల్ కుపంపనున్నారు.

మరికొన్నింటివిషయంలో దరఖాస్తుల ఆధారంగా వారికి నోటీసులు ఇచ్చి రెవెన్యూ బృందాలు గ్రామాలకు వెళ్లి క్షేత్రాస్థాయిలో అన్నీ పరిశీలించి అక్కడే పరిష్కరించేలాప్రణాళిక రూపొందిస్తున్నారు. గత 17 రోజులుగా గ్రామాల వారీగా రెవిన్య గ్రామసభలు నిర్వహించి బాధితుల నుంచి ఆర్జీలు స్వీకరించే కార్యక్రమం ముగియడంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎన్ని సమస్యలు ఆర్జీల రూపకంగా వచ్చిందో ఒక లెక్క తేలింది.

వీటిని పరిష్కరించే దిశగా జిల్లా అధికార యంత్రాంగం ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తుంది.రెవిన్యూ గ్రామాల్లో ఆర్జీలు ఇలా వచ్చాయి.ఈ నెల మూడు నుంచి 20 వరకు జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన రెవెన్యూ గ్రామ సభల్లో భాగంగా యాదాద్రి జిల్లాలో 14 వేల 328 దరఖాస్తులుఅందాయి.

అందులో అడ్డగూడూరు మండలంలో 22 64, ఆలేరు మండలంలో 560 ,భువనగిరి మండలంలో 892 ,బీబీనగర్ మండలంలో 939, బొమ్మలరామారం మండలంలో 13 03 ,పోచంపల్లి మండలంలో 299, చౌటుప్పల్ మండలంలో 691, వలిగొండ మండలంలో 603, గుండాల మండలంలో 736, మోటకొండూరు

మండలంలో 26, మోత్కూరు మండలంలో 701, సంస్థ నారాయణపురం మండలంలో 998, రామన్నపేట మండలంలో 687 ,రాజాపేట మండలంలో 1077, తుర్కపల్లి మండలంలో 16 37 , యాదగిరిగుట్ట మండలంలో 917 దరఖాస్తుల చొప్పున రెవెన్యూ సదస్సులో అధికారులకు ఆర్జీల రూపకంగా అందాయి.

## రూ. 9 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ

ప్రభాతవార్త, నడిగూడెం, (సూర్యాపేట)

రాష్ట్రంలోని రైతాంగ సంక్షేమానికి ఏడాదిన్నర కాలంలో ఒక లక్షా 4 వేల కోట్ల రూపాయలు ఖర్చుచేసిన ప్రభుత్వం దేశంలో ఏదైనా ఉందంటే అది రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వమేనని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం వానాకాలం పంట సాగుకు ప్రవేశ పెట్టిన"రైతు భరోసా" పథకం కింద కేవలం 9 రోజుల వ్యవధిలో రాష్ట్రవ్యాప్తంగా 9 వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాలలో జమ చేసిన సందర్భాన్ని పురస్కరించుకొని మంగళవారం హైదరాబాద్ డా బిఆర్ అంబేద్కర్ సచివాలయం ఆవరణ నుండి నిర్వహించిన "రైతు భరోసా సంబరాలలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి రైతు వేదికల నుండి రైతులతో ముఖాముఖి నిర్వహించిన కార్యక్రమానికి చివ్వెంల మండల గుంపుల తిరుమలగిరి రైతు వేదిక నుండి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, మార్కెట్ కమిటి చైర్మన్ వేణారెడ్డి, వ్యవసాయ శాఖ శ్రీధర్ రెడ్డి, , స్పెషల్ ఆఫీసర్ జగదీశ్ రెడ్డి ,ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 16వ తేదీన వ్యవసాయ విస్వ విద్యాలయం, హైదరాబాద్ నుండి 1600 రైతు వేడుకలు ద్వారా రైతు భరోసా నిధులు చెల్లింపుపై 6.40 లక్షల మంది రైతుల సమక్షంలో 9 రోజుల్లో 9వేల కోట్ల రూపాయలు అన్నదాతలకు సాగు అవసరాలకు రైతు భరోసా నిధులు ఇస్తామని చెప్పి, ఇచ్చిన మాట ప్రకారం కేవలం 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు ఇచ్చిన ఘనత తమ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. వ్యవసాయం దండగ కాదు ,వ్యవసాయం పండుగ చేసి రైతును రాజును చేసే వరకు రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రైతుని రాజును చేసేందుకు తెలంగాణ రైతాంగానికి వ్యవసాయాన్ని లాభసాటి చేసే వరకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలబడుతుందని ఆయన తెలిపారు. తెలంగాణ రైతన్నల పక్షాన గోదావరి, కృష్ణా జలాలపై శాసనసభలో చర్చ పెడదామని ఆనాటి ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావుకు సవాలు విసిరారు.పదేళ్ల రాష్ట్రాన్ని తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకొని ప్రాజెక్టులన్ని పడవ పెట్టిన ఘనత భారత రాష్ట్ర సమితి దేనని ఆయన స్పష్టం చేశారు.సచివాలయం సాక్షిగా తెలంగాణ నలుమూలల నుండి 1600 రైతు వేదికల ముందు 70 లక్షల కుటుంబాలు 1 కోటి 49 లక్షల ఎకరాల యజమానులకు 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా నిధులు జమచేసినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం భూమి కోసం భుక్తి కోసం జరిగిన రైతాంగ పోరాటాన్ని గుర్తు చేశారు ఆదిలాబాద్ నుండి జరిగిన పోరాట యోధులను స్మరించుకున్నారు. రైతులకు ఉచిత విద్యుత్తు ఇచ్చింది డా వై ఎస్ రాజశేఖర రెడ్డి అని అన్నారు. భూమికి ప్రజలకు విడదీయరాని సంబంధం ఉందని అన్నారు. రైతుల ఆత్మ గౌరవం నిలబెట్టేందుకు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన మాట ప్రకారం 2535964 మంది రైతులకు 20617 కోట్లు రుణ మాఫీ చేసినట్లు తెలిపారు. గత ప్రభుత్వం ఇస్తానని చెప్పిన 7625 కోట్లు కూడా ఇచ్చామని తెలిపారు. గత సంవత్సరం 2 కోట్ల 80 లక్షల .మెట్రిక్ టన్నులు పండించి తెలంగాణ రాష్ట్రం అత్యధికంగా వరి పండించిన రాష్ట్రంగా నిలిచిందని తెలిపారు. గత ప్రభుత్వం వరి వేస్తే ఉరి అన్నారని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం 500 బోనస్ ఇస్తామని చెప్పి ధాన్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు.కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతికి నిలయంగా మార్చి ఐస్వర్య వంతులు అయ్యారని, గత ప్రభుత్వము రాష్ట్రాన్ని దివాలా తీయించిందని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు బాగా లేకున్నా పాఠశాలలు అభివృద్ధి, ఉద్యోగ నియామకాలు చేశామని అన్నారు. ఈ సమావేశంలో ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఇతర మంత్రులు సిఎస్ రామకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కే వేణా రెడ్డి, మండల ప్రత్యేక అధికారి జగదీశ్ రెడ్డి,డిప్యూటీ తాసిల్దార్ ప్రకాష్, జిల్లా వ్యవసాయ అధికారి.శ్రీధర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు,ఏ ఈ ఓ మానస, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

నివార పై ప్రత్యేక దృష్టి కేంద్రీక రించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో వివిధ అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్షిస్తూ జిల్లాలో క్షయ వ్యాధినివారణకుతీసుకోవాల్సిన చర్యల పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. అలాగే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని,ప్రజలు టైఫాయిడ్,డెంగ్యూ తదితర వ్యాధుల బారిన పడకుండా అప్రమత్తం చేయాలని చెప్పారు.వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని పరిశుభ్రత కార్యక్రమాలు పెంచాలన్నారు.ఎరువులకు ఇబ్బంది లేకుండా చూడాలని వ్యవసాయ అధికారిని, ఇందిరమ్మ ఇండ్లు వేగవంతం చేయాలని హౌసింగ్ పి డి ని ఆదేశించారు.వనమహోత్సవం కింద నాటే మొక్కలు,తదితర అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు ఆన్ లైన్ ద్వారా హాజరైన రాష్ట్ర అటవీ ,పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ఈ సంవత్సరం నిర్వహించే వనమహోత్సవం పై విస్తృత ప్రచారం నిర్వహించాలని, సమూహాలుగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని, ఒక రోజు ఒక శాఖ ద్వారా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తే బాగుంటుందని, వనమహోత్సవం కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ద్వారా ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని, జిల్లాలో మంత్రులు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాలని, జిల్లాకు ఎవరైనా అతిథులు వచ్చినప్పుడు తప్పనిసరిగా మొక్కలు నాటేలా ఏర్పాటు చేయాలని, అన్ని పాఠశాలలు, ప్రభుత్వ సంస్థల్లో మొక్కలు నాటాలని, గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం మొక్కలు అధికంగా నాటాలని, ఇందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళిక చేపట్టాలని, ప్రముఖులు మొక్కలు నాటే స్థలాన్ని ముందే గుర్తించాలని, రహదారికి ఇరువైపులా నాటే మొక్కలు , రహదారికి ఇరు వైపులా,అలాగే మీడియన్ లో పొడవైన మొక్కలు నాటాలని, అడవుల్లో జంతువులు, పక్షుల కి ఆహారంగా వచ్చే పండ్ల మొక్కలు నాటాలని, వనమహోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో కలెక్టర్లది ముఖ్యపాత్ర అని అన్నారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు గృహ నిర్మాణ ,వ్యవసాయ ,రెవెన్యూ ,సీజనల్ వ్యాధులు, టి బి నియంత్రణ పై సమీక్ష నిర్వహించారు. గృహ నిర్మాణ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని, ప్రత్యేకించి జిల్లా కలెక్టర్లు ఈ పథకం కింద పట్టణ స్థాయిలో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన ను సమీక్షించాలని, అలాగే మంజూరైన ఇందిరమ్మ ఇండ్లు, ఇసుక ,బిల్లులు,పురోగతితదితర అంశాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సి ఎస్ ఆదేశించారు. వ్యవసాయం కింద రైతు భరోసా, ఎరువుల నిర్వహణను ప్రతిరోజు పర్యవేక్షించాలని, ఎరువులు ఇతర జిల్లాలకు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని, ప్రత్యేక అధికారులను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు ఎరువుల దుకాణాలను తనిఖీ చేయించాలని ,ఆయిల్ పామ్ తోటల లక్ష్యాలను సాధించాలని చెప్పారు.వన మహోత్సవ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులతో పాటు, అధికారులందరూ హాజరయ్యేలా చూడాలని , లక్ష్యానికి మించి మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. రెవెన్యూ సదస్సులలో స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారంపై దృష్టి సారించాలని ఆయన సూచించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్య ఆరోగ్య శాఖ తో పాటు, ఇతర సంబంధిత శాఖల సమన్వయంతో ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా చూడాలని అన్నారు. అలాగే టి బి ముక్తి భారత్ కింద ప్రజలు టి బి వ్యాధి బారిన పడకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి చెప్పారు. రాష్ట్ర స్థాయి నుండి సంబంధిత శాఖల ఉన్నతాధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరు కాగా ,జిల్లా నుండి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తో పాటు, అదనపు కలెక్టర్లు జె. శ్రీనివాస్, నారాయణ అమిత్, జిల్లా అటవీశాఖాధికారి రాజశేఖర్, గృహనిర్మాణ శాఖ పిడి రాజకుమార్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పుట్ల శ్రీనివాస్,డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ కల్యాణ్ చక్రవర్తి ,జిల్లా సహకార అధికారి పత్యా నాయక్,డిఆర్డిఓ శేఖర్ రెడ్డి ,జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, హార్టికల్చర్ డి డి అనంత రెడ్డి తదితరులు హాజరయ్యారు.

## విద్యార్థి తన లక్ష్యాలు సాధించుకున్నప్పుడే బంగారు భవిష్యత్తు

*పెద్దవూర జూన్ 24 ప్రభాతవార్త*



విద్యార్థి తనకంటూ ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఆ దిశగా పయనించినప్పుడు మాత్రమే బంగారు భవిష్యత్తు ఉంటుందని పెద్దవూర ఎస్ఐ వై. ప్రసాద్ ఆన్నారు.మంగళవారం టీజీడబ్ల్యూ యూ ఆర్ జే సీబాలుర పెద్దవూర కాలేజీలో యాంటీ డ్రగ్స్ మిషన్ పరివర్తన్ కార్యక్రమంలో భాగంగా పెద్దవూర ఏ స్ ఐ వై ప్రసాద్ ముఖ్య అతిదిగా హాజరయ్యారు. ప్రధానోపాధ్యాయుడు మంగ్తా భుక్య అధ్యక్షతన మాధకా ద్రవ్యాల నిరోదకత యువత అవగాహన సదస్సు నిర్వహించారు. .ఈ కార్యక్రమం లో కళాశాల విద్యార్ధులనుద్ధేశించి ఎస్ఐ ప్రసాద్ మట్లాడుతు యువత డ్రగ్స్ దుష్ప్రభాల బారిన పడకుండా అవగాహన కలిగి ఉండాలని, కెరీర్ లో లక్ష్య సాధన మీధ కృషి చేయాలన్నారు . కార్యక్రమం లో అధ్యాపకులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

*పెద్దవూర జూన్ 24 ప్రభాతవార్త*



పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఎంపీడీవో,ఎంఈఓ తరిరాము అన్నారు. మంగళవారం ఎంపీడీవో ప్రధానోపాధ్యాయుల సమావేశం లో మాట్లాడుతూ బడిబాటలో ఎన్రోల్మెంట్ మధ్యాహ్నం భోజనం,పాఠశాల పరిశుభ్రత, టాయిలెట్లు అవసరం ఉన్నవారు, ఇంకుడు గుంతల అవసరం ఉన్నవాళ్లకి, న్యూట్రిషన్ గార్డెన్ ఏర్పాటుకు అవసరం ఉన్నవారు రేపటి వరకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ సమావేశంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఝాన్సీ,శ్రీనివాస్, సుదర్శన్, మండల నోడల్ ఆఫీసర్ శేషు, ఎంఎన్ఓ, హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కేజీబీవీ ఎస్ఓ పాల్గొన్నారు.

## సాగర్ కొత్త బ్రిడ్జి వద్ద పోలీసు తనిఖీలు

నాగార్జునసాగర్ ఎస్ఐ ముత్తయ్య

*నాగార్జునసాగర్ ప్రభాతవార్త జూన్ 24*



మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నాగార్జునసాగర్ ఎస్ ఐ ముత్తయ్య అన్నారు,మంగళవారం సాయంత్రము నాగార్జునసాగర్ కొత్త బ్రిడ్జి వద్ద పోలీసు భద్రత తనిఖీలు నిర్వహించారు,ఈ సందర్భంగా ఎస్ఐ ముత్తయ్య మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలు నడిపేవారు,డ్రైవింగ్ లైసెన్సు హెల్మెట్ కలిగి ఉండాలి మద్యం సెవించి వాహనాలు నడపడం గాని మైనర్లు వాహనాలు నడిపిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు, వాహనదారులు రోడ్డు భద్రత నియమవాలని పాటించాలని అన్నారు, కాలనీలలో ఎక్కడైనా ఏదైనా అనుకోని సంఘటనలు జరిగితే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన కోరారు, యువత మద్యాము,గంజాయి,వంటి వేశనాలకు బానిస కాకూడదని ఆయన కోరారు.వీరితోపాటు హెడ్ కానిస్టేబుల్ శంకర్ బాబు, పోలీసు,హోంగార్డ్ సిబ్బంది ఉన్నారు.

## రైతు భరోసా విజయోత్సవ సంబరాలు

*నిడమనూరు ప్రభాతవార్తాజూన్ 24*



మండల కేంద్రంలోని రైతు వేదిక క్లస్టర్ పరిధిలో మంగళవారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు భరోసా విజయోత్సవ సంబరాలు, రైతు వేదికల వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో ముఖాముఖి ద్వారా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు అత్యధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి నోడల్ ఆఫీసర్ తహసిల్దార్ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంత సత్యం పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో కొండా శ్రీనివాసరెడ్డి ముంగి శివ మారయ్య, ఏఈఓ విజయ్ చంద్ర, బైరెడ్డి వెంకటరెడ్డి, చరక శ్రీను, మెరుగు శ్రీనివాస్, మండలి నాగేంద్ర, వెంకట్ రెడ్డి, సత్యనారాయణ నిడమనూర్, బంకపురం , శాఖాపురం రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రికి రైతు భరోసా విజయోత్సవ పాలాభిషేకం

*నిడమనూరు ప్రభాతవార్త జూన్ 24*



నిడమనూరు మండల కేంద్రంలోని రైతు వేదిక ప్రాంగణంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈనెల 16వ తారీకు వదులుకొని 24వ తేదీ వరకు రైతులందరికీ అకౌంట్ లో డబ్బులు జమ చేసినందుకు రైతు భరోసా సంబరాలు చేసుకుంటూ రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం మంగళవారం మాట్లాడుతూ ముఖ్యమంత్రి రైతన్నలకు ఎల్లప్పుడూ అండగా ఉంటాడని అన్నారు రైతులకు ఒక కోటి 49 లక్షల తొమ్మిది వేల 111 ఎకరాలకు రైతు భరోసా అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీ దే అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ముంగి శివ మారయ్య, కొండా శ్రీనివాస్ రెడ్డి, చరక శంకర్, బైరెడ్డి వెంకట్ రెడ్డి, బొల్లం బాలయ్య, ఊర రవి, జయపాల్ రెడ్డి, మెరుగు శ్రీనివాస్, మండల్ నాగేందర్, జానయ్య, సత్యనారాయణ, రవి, శ్రీను, శంకర్ రైతు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి.....

సరదా కోసం మొదలైన అలవాటు మత్తులోకి నెడుతోంది

మాదకద్రవ్యాలను అంతమొందించడంలో యువత భాగస్వాములు కావాలి

కొండమల్లేపల్లి ఇంచార్జ్ సిఐ రాజు, ఎస్సై డి. నరసింహులు



పెద్ద అడిశర్లపల్లి, 24జూన్, ప్రభాతవార్త:యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చాలని కొండమల్లేపల్లి ఇన్చార్జి సీఐ రాజు, గుడిపల్లి ఎస్సై డి. నరసింహులు అన్నారు, మంగళవారం నాడు మాదకద్రవ్యాల వారోత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు యువత మత్తు పదార్థాలకు బానిసలై బతుకులను బుగ్గిపాలు చేసుకుంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి వాటికి దూరంగా ఉండి చదువులపై దృష్టిసారించి లక్ష్యాలను నెరవేర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్. శీనయ్య, పోలీస్ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యా యులు తదితరులు పాల్గొన్నారు.




## అధిక వడ్డీ వ్యాపారులను నమ్మి మోసపోవద్దు

కొండమల్లేపల్లి ఇంచార్జ్ సిఐ రాజు, ఎస్సై డి. నరసింహులు



**పెద్ద అడిశర్లపల్లి, 24జూన్, ప్రభాతవార్త:** అధిక వడ్డీ వ్యాపారులకు డబ్బులు ఇచ్చి మోసపోవద్దని కొండమల్లేపల్లి ఇన్చార్జి సీఐ రాజు, ఎస్సై డి నరసింహులు అన్నారు, మంగళవారం నాడు మండలంలోని వద్దిపట్ల గ్రామంలో సైబర్ నేరాలు మల్టీలెవెల్ మార్కెటింగ్ నేరాలు, అధిక వడ్డీ ఆశ చూపి చేసే ఆర్థిక నేరాల గురించి స్థానిక ప్రజలతో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధిక వడ్డీలకు ఆశపడి కష్టార్జితం చేసి సంపాదించిన డబ్బును, అధిక మొత్తంలో వడ్డీ వస్తుందని ఇతరుల దగ్గర వడ్డీలకు తీసుకువచ్చిన డబ్బులను, బంగారు ఇల్లు తాకట్టు పెట్టి తెచ్చిన డబ్బులను మల్టీ లెవెల్ మార్కెటింగ్, సైబర్ నేరాలు డబ్బును తొందరగా రెట్టింపు చేస్తామని చెప్పి మోసం చేసే వ్యక్తుల కు డబ్బులు ఇచ్చి మోసపోకండి అని మల్లేపల్లి ఇన్చార్జి సీఐ రాజు,ఎస్ఐ నరసింహులు వివిధ మోసపూరిత నేరాల గురించి అవగాహన కల్పించడం జరిగినది,

## డిండి యువత చేయూత

*డిండి, జూన్ 24, ప్రభాతవార్త*



డిండి యువత చేయూత అనే నినాదంతో డిండి గ్రామంలో ఎవరు మరణించిన కుల మత బేధం లేకుండా ప్రతి ఒక్కరికి ఎదో ఒక విదంగా సహకరించాలన్న దృఢ సంకల్పం తో ఈ 19 మంది సభ్యులతో ఈ గ్రూప్ ఏర్పడిన విషయం విదితమే. అందులో భాగంగా కంపెనీ చిట్టెమ్మ మరణించటంతో రూ.10వేలను వారి కుటుంబ సబ్యులకి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు పున్న దినేష్, బాదమోని శ్రీనివాస్ గౌడ్, ఎ.టి.కృష్ణ, జబ్బు శ్రీశైలం, పున్న లక్ష్మణ్, గుర్రం రాకేష్, అబ్దుల్ ఖయ్యూమ్, కొంపల్లి వేణుగోపాల్,,కొర్ర మధు, గౌస్, గుర్రం శేఖర్, మునగపాటి శ్రీను, చింతపల్లి నరేష్, బికుమాండ్ల రంగయ్య, నూకం అంజనేయులు,బోల్లే శైలెష్, పులిగిల్ల శ్రీపతి రావు,రమేష్ గోల్డ్,మాడిసెట్టి సత్యం తదితరులు పాల్గొన్నారు.

## రెగట్టే దినేష్ రెడ్డి పుట్టినరోజున 150మందికి అన్నదానం..

**నార్కట్పల్లి ప్రభాతవార్త జూన్ 24** మాజీ ఎంపీపీ, మాజీ గ్రంధాలయం చేర్మెన్, రెగట్టే మల్లికార్జున్ రెడ్డి, శోభ, కుమారుడు రెగట్టే దినేష్ రెడ్డి, పుట్టినరోజు సందర్భంగా పుల్లంల ముత్తయ్య ప్రజ్ఞపురం రామకృష్ణ కలిసి మనం స్వచ్చంద సంస్థలో 299రోజున బిక్షాటన చేసే వారికీ నిరుపేదలకు నిస్సహాయులకు బాటసారులకు 150మందికి అన్నదానం చేయడం జరిగింది. మా గురువు దైవ సామానులు రెగట్టే మల్లికార్జున్ వారి కుమారుడు మా మధ్యలేకపోవడం మా అందరికి తీరనిలోటు, అతని పుట్టినరోజునా ఆకలి తో ఉన్నవారి కడుపు నింపి మా దినేష్, ని వారిలో చూసుకున్నాం, అని అన్నారు, పాలు చోట్ల స్కూల్లో బుక్స్ పెన్స్,పండ్లు దానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో చిట్యాల రవిచంద్ర, వడ్డేపల్లి నాగరాజు, బెల్లి సందీప్, రేగట్టే సంతోష్ రెడ్డి, భాషపాక మల్లేష్,మనోహర్ పోలె రాజు తదితరులు పాల్గొన్నారు.



## అనంతగిరిలో రైతు భరోసా విజయోత్సవ సంబరాలు



*అనంతగిరి జూన్ 24 ప్రభాత వార్త:*
మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో రైతు భరోసా విజయోత్సవ సంబరాలు పార్టీ శ్రేణులు,రైతులతో కలిసి ఘనంగా జరిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర క్యాబినెట్ వర్గానికి తో పాటు స్థానిక మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.అనంతరం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభ్నుత్వలో వ్యవసాయం దండగ కాదు పండగలా సాగుతుందని రైతులు ఆనంద వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.తొమ్మిది రోజుల్లోనే 9వేల కోట్ల రూపాయలు రైతు భరోసా కింద నిధులు ఖాతాలో విడుదల చేసిన సందర్భంగా విజయోత్సవ సంబరాలు జరుపుకుంటున్నట్లు ఆయన తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతిగా రైతులు పక్షానా ఎప్పుడు ఉందనడానికి రైతు భరోసాయే నిదర్శనం అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చుండూరు వెంకటేశ్వరరావు, నాయకులు దేగ కొండయ్య ఈదుల కృష్ణయ్య,బుర్ర నర్సి రెడ్డి, గద్దె రామారావు,రామకోటయ్య గౌడ్, కనగాల వీరయ్య,రాజు నాయక్, బానోతు వేణు,కత్రం నాగేందర్ రెడ్డి,మందపల్లి వెంకటేశ్వర్లు,భూక్య నారాయణ,సుక్య నాయక్, వెంకటేశ్వర్లు,హరిబాబు పార్టీ కార్యకర్తలు,నాయకులు, పాల్గొన్నారు.

## మంత్రి ఉత్తమ్ చిత్రపటానికి పాలాభిషేకం



*మేళ్లచెరువు జూన్ 24 ప్రభాతవార్త*
మేళ్లచెరువులో మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల మంత్రి నలమాద ఉత్తమ్‌కుమా ర్ రెడ్డి చిత్రపటానికి ఘనంగా పాలాభిషేకం నిర్వహించారు. రూ.1 లక్ష 5 వేల కోట్లు ఖర్చు చేసి అనేక విధాలుగా మేలు చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి హృదయపూర్వకంగా కృతజ్ఞతలు,అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమాలలో కొట్టె పద్మ సైదేశ్వరరావు,గాయం గోపిరెడ్డి,చాగంరెడ్డి పద్మ గోవిందరెడ్డి,కాకునూరు భాస్కర్‌రెడ్డి,శె ట్టి రామచంద్రరావు,ఇరిగెల రామకృష్ణరెడ్డి,ముడెం, సాముల శ్రీనివాసరెడ్డి,కాకునూరు వెంకటరెడ్డి,గజ్జల శంకరరెడ్డి,చాగంరెడ్డి శంభిరెడ్డితోపాటు భారీ సంఖ్యలో అన్ని గ్రామాల నాయకులు, పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

*గరిడేపల్లి, జూన్ 24, ప్రభాతవార్త :*
రైతుల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని మండల కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పిలుపుమేరకు మండల కేంద్రమైన గరిడేపల్లి లో మంగళవారం సాయంత్రం రైతు భరోసా సంబరాలను ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పలువురు నాయకులు మాట్లాడుతూ రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. వ్యవసాయం పండుగ లాగా చేస్తూ రైతుకు సాగులో ఉన్న ప్రతి ఎకరానికి రైతు భరోసా పథకం ద్వారా 6000 రూపాయలు ఇప్పటికే రైతుల ఖాతాల్లో జమ చేశారని తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు బాణసంచ కాల్చి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం రైతు వేదిక వద్ద ఏర్పాటుచేసిన ముఖ్యమంత్రి ప్రసంగాన్ని రైతులు నాయకులు వీక్షి ంచారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్ రెడ్డి, మాజీ ఎంపీపీ పైడిమర్రి రంగనాథ్, మాజీ జెడ్పిటిసి పెండెం శ్రీనివాస్ గౌడ్, గుండు రామాంజిగౌడ్, మండల పార్టీ మహిళా అధ్యక్షురాలు చామకూరి రజిత, మాజీ ఎంపీటీసీలు సందీప్, పరమేష్, మాజీ సర్పంచ్ మంగళగిరి నాగరాజు, పెండెం ముత్యాలు గౌడ్, కొప్పుల శ్రీనివాసరెడ్డి, గుండు సైదులు, గట్టి కొప్పుల లక్ష్మారెడ్డి, కుక్కునూరు సైదులు, కొలిపాక కృష్ణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా సంబరాలు



*మునగాల జూన్ 24 ప్రభాతవార్త*
మండల కేంద్రంలో రైతు భరోసా సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలో రైతులకు రైతు భరోసా ,బోనస్, రుణమాఫీ ,రైతుల ప్రయోజనాల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందన్నారు. రైతును రాజు చేసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. తొలుత గణపవరం క్రాస్ రోడ్ లో సంబరాలు జరుపుకున్నారు. రైతు వేదిక ముందు సీఎం రేవంత్ రెడ్డి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి లకు పాలాభిషేకం చేశారు. అనంతరం రైతు భరోసా వీడియో కాన్ఫరెన్స్ వీక్షి ంచారు.ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు బచ్చు. అశోక్, కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల. కోటేశ్వరావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నల్లపాటి.శ్రీనివాస్, కాసర్ల శ్రీనివాస్, ఉప్పుల .జానకి రెడ్డి, పసుపులేటి. గోపి,వెంకట్, గిరి, గోపి, మాతంగి బసవయ్య, ఈదరావ్, రషీద్, నాగేశ్వరరావు ,రామాంజి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు కిందపడి వ్యక్తి మృతి

*అనంతగిరి జూన్ 24 ప్రభాత వార్త :*



ప్రమాదవశాత్తు కిందపడే వ్యక్తి మృతి చెందిన ఘటన మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామంలో చోటుచేసుకుంది.ఎస్సై నవీన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన చిన్న పొంగు పుల్లయ్య (48) వ్యవసాయ కూలీల జీవనం సాగిస్తూ ఈనెల శనివారం రాత్రి మద్యం సేవించి ఇంటికి తిరిగి వెళుతున్న క్రమంలో కాలుజారీ సిసి రోడ్డుపై కింద పడటంతో తలకి బలమైన గాయమైందన్నారు.కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.పరిస్థితి విషమంగా ఉండటం మెరుగైన చికిత్స కోసం సికింద్రాబాద్ లోని గాంధీ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం సుమారు రాత్రి 9:00 సమయంలో పుల్లయ్య మృతి చెందాడు.మృతుడి తల్లి చిన్నపంగు నారమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నవీన్ కుమార్ తెలిపారు.

## ఎల్ఈడి బల్బుల బహుకరణ.



*కోదాడ, జూన్ 24, ప్రభాతవార్త:*
మండల పరిధిలోని కాపుగల్లు గ్రామంలో గ్రామానికి చెందిన టిఆర్ఎస్ నాయకుడు దొంతగాని అప్పారావు గ్రామానికి 100 ఎల్ఈడి బల్బులను మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి క్రమానుగతంగా జరిగేదని, కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో అభివృద్ధి కుంటుపడి ఉందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం వెనకాడుతుందన్నారు. సత్వరమే ప్రభుత్వం స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.




## నేడు జిల్లా స్థాయి ఎంపికలు

*నడిగూడెం, జూన్ 24, ప్రభాతవార్త:*
రాష్ట్ర స్పోర్ట్స్ స్కూల్ హకీంపేట, అదిలాబాద్, కరీంనగర్లలో నాలుగో తరగతిలో ప్రవేశం కోసం ఆన్లైన్ రిజిస్ట్రేషన్ ద్వారా నమోదు చేసుకొని మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులకు ఈనెల 25న సూర్యాపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లా స్థాయి ఎంపికలు నిర్వహిస్తున్నట్లు జిల్లా యువజన క్రీడల అధికారులు తెలిపారు. జిల్లాస్థాయికి హాజరైన విద్యార్థులకు 9 మోటార్ క్వాలిటీ టెస్టులు నిర్వహించి అందులో ప్రతిభ కనబరిచిన పదిమంది బాలురు పదిమంది బాలికలను ఎంపిక చేసి రాష్ట్రస్థాయిలో జరిగే సెలక్షన్స్ కు పంపనున్నట్లు తెలిపారు. ఎంపిక కు వచ్చే విద్యార్థులు స్టడీ సర్టిఫికెట్, జనన ధ్రువీకరణ పత్రము, పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు ఐదు, మూడవ తరగతి ప్రోగ్రెస్ కార్డు, ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రాలను తీసుకొని హాజరుకావాలని కోరారు.

## సమ్మె విజయవంతానికి ప్రచారం

*నడిగూడెం, జూన్ 24, ప్రభాతవార్త:*
కేంద్ర ప్రభుత్వము కార్మికుల హక్కులను కాలరాస్తుందని మండల సిపిఎం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. జులై 9న జరప తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ మండలంలో మంగళవారం ప్రచారం చేపట్టారు. కేంద్ర ప్రభుత్వము కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందన్నారు. గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికుల సర్వీస్ను క్రమబద్ధీకరించాలని వేతనాలను పెంచాలని డిమాండ్ చేశారు. చాలీచాలని వేతనాలతో కార్మికులు నానా అవస్థలు పడుతున్నారు అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలను పెంచాలన్నారు. గ్రామాల్లో కరపత్రాలతో ప్రచారం నిర్వహించి దేశవ్యాప్త సమ్మెలో కార్మిక వర్గం అంతా పాల్గొనాలని కోరారు. కేంద్ర ప్రభుత్వము కార్మికుల సమస్యల పట్ల నిరక్ష ్యం వహిస్తుందన్నారు.

## ఉపాధి కూలీలకు తప్పని తిప్పలు

*నడిగూడెం, జూన్ 24, ప్రభాతవార్త:*
జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు చేసిన కూలీలకు వేతనాలు తీసుకోవడంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. గ్రామాలలో పోస్టల్ సేవలు అందుబాటులో ఉండకపోవడంతో దూర ప్రాంతాలకు వెళ్లి వేతనాలను తెచ్చుకోవాల్సి న పరిస్థితి నెలకొంది. ఉపాధి కూలీల వేతనాలను అధికారులు పోస్ట్ ఆఫీసుల్లో జమ చేస్తున్నారు. గ్రామాల్లో తపాలా సేవలు పూర్తిస్థాయిలో అందుబాటులో లేకపోవడంతో దూరంగా ఉన్న గ్రామాలకు వెళ్లి వేతనాలు తెచ్చుకోవాలంటే ఇబ్బందులు తలెత్తుతున్నాయి. జిల్లాలో 486 గ్రామ పంచాయతీలు ఉండగా 319 బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్ లో 29 సబ్ పోస్ట్ ఆఫీసులు ఉన్నాయి. కొన్ని గ్రామాలలో పోస్ట్ ఆఫీసులు లేకపోవడంతో నాలుగైదు కిలోమీటర్లు దూరం వెళ్లి పోస్ట్ ఆఫీస్ ఉన్న గ్రామాలలో వేతనాలను కూలీలు తీసుకుంటున్నారు. ఆసరా పింఛన్లు కూడా పోస్ట్ ఆఫీస్ ల ద్వారా పొందుతున్నారు. దీంతో పోస్ట్ ఆఫీసుల్లో సిబ్బందికి పని భారం పెరిగింది. కూలీలకు ఇబ్బందులు కలగకుండా గ్రామాలలో కూడా పోస్ట్ ఆఫీస్ లను ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

## రైతు భరోసా సంబరాలు



*నడిగూడెం, జూన్ 24, ప్రభాతవార్త:*
మండలంలో రైతు భరోసా సంబరాలు మంగళవారం నిర్వహించారు. రైతులకు ఎలాంటి పరిమితులు షరతులు విధించకుండా వ్యవసాయ భూముల జాబితాలో ఉన్న మొత్తం విస్తీర్ణానికి పెట్టుబడి సాయం అందించినందుకు గాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. నడిగూడెం, సిరిపురం, కరివిరాల క్లస్టర్ల పరిధిలో రైతు భరోసా సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లో మండల వ్యవసాయ శాఖ అధికారి దేవప్రసాద్, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# హక్కుల సాధన కోసం గొర్ల కాపర్లు ఐక్యం కావాలి

*ఆత్మకూరు(ఎం),జూన్ 24 ప్రభాతవార్త:*

గొర్రెలు, మేకల పెంపకందారులు తమ హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడి సాధించుకోవాలని గొర్రెల మేకల పెంపకదారుల సంఘం జిల్లా అధ్యక్షులు దయ్యాల నర్సింహ్మా పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలోని పిఎస్ ఫంక్షన్ హాల్ లో జరిగిన గొర్రెల, మేకల పెంపకదారుల సంఘం మండల సదస్సు గునమోని స్వామి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు దయ్యాల నర్సింహ్మా హాజరై మాట్లాడుతూ గొర్ల కాపరులు అనేక సమస్యతో రకరకాలుగా ఇబ్బందులు పడుతున్నారన్ని అన్నారు. గొర్రెల, మేకల పెంపకందారుల సంఘం నిర్వహించిన అనేక పోరాటాల ఫలితంగా కెసిఆర్ ప్రభుత్వం గొర్ల పంపిణీ పథకం ప్రకటించింది. సగం మందికి పంపిణీ చేసి మిగతా సగం మందితో డీడీలు కట్టించుకుని పంపిణీ చేయకుండా మోసం చేసిందన్ని, గత ఎన్నికల ముందు బిఆర్ఎస్ ప్రభుత్వం గొర్ల పంపిణీ చేయలేదని, అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో రెండు లక్షల రూపాయలు నగదు బదిలీ చేస్తామని కామారెడ్డిలో జరిగిన బీసీ డెకరేషన్ కాంగ్రెస్ మేనిఫెస్టో పేజీ నెంబర్ 15,16,17 లో పెట్టిందని అన్నారు. అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్నా బిఆర్ఎస్ ప్రభుత్వం కట్టించుకున్న డీడీలను వాపస్ ఇచ్చింది తప్ప గొర్ల పంపిణీ చేయలేదని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గొర్ల కాపరుల అకౌంట్లో రెండు లక్షల నగదు బదులు చేయాలని, ప్రమాదవశాత్తు మరణించినచో 10 లక్షలు రూపాయలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అలాగే మండలంలోని పారుపల్లి జేవిటపైసమయపాలన పాటించకుండా



విధులకు హాజరుకాని పారుపల్లి జేవిటపై శాఖా పరమైన క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని యాదాద్రి కార్యదర్శి మద్దెపురం రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం మండల తహసీల్దార్ కార్యాలయం ముందు జిఎంపిఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి తహసిల్దార్ కు వినతి పత్రంను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొర్రెలకు ఉచిత నట్టల మందులు పంపిణీ చేయాలని వీధికుక్కల నుండి గొర్రెలను కాపాడాలని, చనిపోయిన గొర్రెలకు పదివేల రూపాయలు చొప్పున నష్టపరిహారం చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కమిటీ సభ్యులు గుండెబోయిన స్వామి, నరాముల గణేష్, మజ్జిగ రాంబాబు, కవిడె నర్సింహ్మా, మర్యాల వెంకటేష్,దయ్యాల క్రిష్ణమూర్తి, కవిడె శ్రీను, చిన్నం యాదయ్య, దుర్గం యాదమల్లు, కొసన శ్రీశైలం, చిన్నం లక్ష్మయ్య, దయ్యాల బీరయ్య, కోరె యాదగిరి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అవగాహన కల్పించిన పోలీసులు

*బీబీనగర్, జూన్ 24 ప్రభాతవార్త*

:మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం రాచకొండ పోలీస్ కమిషనర్, ఎస్ ఓ టి ఎల్బీనగర్ ఇన్చార్జ్ అడిషనల్ డీసీపీ ఎం.డి షాకీర్ హుస్సేన్ సూచన మేరకు విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏ హెచ్ టి యు ఎస్ఐ జి. వెంకట శ్రీను, కే. రాముల నాయక్, కానిస్టేబుల్ కే. లలిత ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఎస్సై రాముల నాయక్ మాట్లాడుతూ బాల కార్మికులు, నిర్బంధ కార్మికులు, బాలికలు, మహిళలపై జరుగుతున్న లైంగిక వేధింపులు, బాల్య వివాహాలు, పిల్లలపై లైంగిక వేధింపులు, లైంగిక దాడులు, బలవంతపు వ్యభిచారం, వేరే దేశాలకు అమ్మేయడం, యాంటీ ర్యాగింగ్, సైబర్ క్రైమ్, ప్రయాణంలో టీ సేఫ్ అప్లికేషన్, రోడ్డు భద్రత, డ్రగ్స్, ఈ టీజింగ్, కొత్త చట్టాలపై అవగాహన కల్పించారు. మహిళలు ఒంటరిగా ఆటోలలో బస్సులలో ప్రయాణిస్తున్నప్పుడు ఏదైనా అనుమానంగా అనిపిస్తే డయల్ 100 ను సంప్రదించాలని తెలిపారు. మహిళలు పలు జాగ్రత్తలు పాటించి ధైర్యంగా ముందుకు సాగి ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరికి కూడా భయపడకుండా ధైర్యంగా ఉండాలని తెలిపారు. ఒకవేళ సైబర్ మోసాలకు గురి అయితే సైబర్ క్రైమ్ డయల్ 19 30 ఉమెన్ హెల్ప్ లైన్ 1091, 181 చైల్డ్ హెల్ప్



లైన్ 10 98/112 డయల్ 100 వంటి విభిన్న సేవల కోసం వేర్వేరు నంబర్లను ప్రజలు ఉపయోగించేవారు వీటి స్థానంలో ఒకటే నంబర్ 112 కొనసాగుతుందని తెలిపారు. అన్ని అత్యవసర సేవలకు వేగంగా సమర్థవంతంగా స్పందించేందుకు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి. ఇంద్ర జ్యోతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## టిడిపి మండల అధ్యక్షుడుగా : చాగంటి

*బొమ్మలరామారం జూన్ 24 ప్రభాతవార్త*

: టిడిపి పార్టీ మండల అధ్యక్షుడుగా మండల కేంద్రానికి చెందిన చాగంటి బాల నరసింహులు మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ముదిరాజు భవన్ లో గ్రామ శాఖ అధ్యక్షులు షాదం కృష్ణ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా ఆలేరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ రేగు బాల నరసింహ. పరిశీలకులు జెర్రీ పోతుల కుమార్ ఆధ్వర్యంలో మండల కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో బాలరాజ్ దాసరి బాల్ రెడ్డి స్థానాల రవీందర్ భైరబోయిన నరసింహ దాసరి జనార్దన్ రెడ్డి , గుంటూరు బాల నరసింహ పంజా శ్రీను కాట్రో తమ్ముడు షాదం కిష్టయ్య మేకల శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి విద్యార్థి ఉన్నతంగా ఎదగాలి మండల విద్యాధికారి సురేష్ రెడ్డి



*బీబీనగర్, జూన్ 24 ప్రభాతవార*

:ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి ఎదిగేందుకు దాతల సహకారం అభినందనీయమని మండల విద్యాధికారి గార్లపాటి సురేష్ రెడ్డి అన్నారు. మండలంలోని జమీలపేట ప్రాథమిక, ఉన్నత పాఠశాలల విద్యార్థులకు మాజీ ఎంపీపీ కాటేపల్లి గోపాల్ రెడ్డి, మాజీ ఎంపిటిసి కొమ్మిడి సుభాష్ రెడ్డి సహకారంతో ఏర్పాటు చేసిన షూలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎరుకల పాండురంగం గౌడ్, మాజీ ఉపసర్పంచ్ శ్రీకాంత్ యాదవ్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయకుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## భువనగిరి వార్త



## యాదగిరిగుట్ట పైన క్షేత్ర పాలకునికి ప్రత్యేక పూజలు

*భువనగిరి, జూన్ 24ప్రభాతవార్త:*



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ మ్మనరసింహస్వామి వారి క్షేత్రపాలక శ్రీ ఆంజనేయ స్వామి వారికి మంగళవారం ప్రత్యేక పూజలు జరిగాయి. యాదగిరిగుట్ట పైన ప్రధానాలయము కు వెళ్లే మెట్ల మార్గంలో, శివాలయంలో, విష్ణు పుష్కరిణి వద్ద గల శ్రీ ఆంజనేయ స్వామి వారికి ప్రధాన అర్చకులు నల్ల స్తీఘల్ లక్ష్మీ మ్మ నరసింహాచార్యులు ఆధ్వర్యంలో అర్చక ులు ప్రత్యేక పూజలు చేశారు. చందన లేపనం అనంతరం పంచామృతాభిషేకాలు, ప్రత్యేక అలంకరణ, తమలపాకులతో పూజలు నిర్వహించారు. మంగళ హారతితో శ్రీ స్వామివారిని కొలిచి పూజలు కొనసాగించారు. క్షేత్రపాలక ఆంజనేయస్వామి వారిని దర్శించుకున్నానంతరం భక్తజనులు శ్రీ లక్ష్మీ మ్మనరసింహస్వామి వారి స్వయంభుల దర్శనం చేసుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ఈవో వెంకట్రావు ఆధ్వర్యంలో ఏఈఓ, సూపర్ ఇండెంట్ ఇతర అధికారులు భక్తులకు సేవలు అం దించారు. భక్తులకు ఆశీర్వచనం చేసిన అర్చకులు తీర్థప్రసాదాలు అంద జేశారు. వివిధ కైకర్యాల ద్వారా శ్రీ స్వామివారి దేవస్థానానికి 21, 14, 936 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు చెప్పారు

## శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకున్న బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్

*భువనగిరి, జూన్ 24 ప్రభాతవార్త*



యాదాద్రి శ్రీ లక్ష్మీ మ్మనరసింహ స్వామి వారిని మంగళవారం కుటుంబ సమేతంగా బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అధికారులు అర్చకులు సాంప్రదాయంగా ఆలయ మర్యాదలతో స్వాగతం పలుకగా ప్రధానాలయంలోని నిజరూప దర్శనం చేసుకుని అష్టోత్తర, సువర్ణ పుష్పార్చన పూజలు చేశారు. ముఖమండపంలో ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్న చైర్మన్ దంపతులకు వేద ఆశీర్వచనం మండలంలో అర్చకులు ఆశీర్వచనం చేయగా, ఆలయ ఏఈఓ గజ్వేల్ రమేష్ బాబు శ్రీ స్వామివారి చిత్రపటం, అభిషేక లడ్డు ప్రసాదం అందజేశారు.

## బీబీనగర్ లో రైతు నేస్తం

*బీబీనగర్, జూన్ 24 ప్రభాతవార్త*

:రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రైతు నేస్తం కార్యక్రమాన్ని బీబీనగర్, పడమటి సోమారం, రాయరావుపేట రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతుబంధు కార్యక్రమంపై రైతులతో ముఖాముఖి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ కృష్ణారెడ్డి, ప్రత్యేక అధికారి సుభాషిని, మండల వ్యవసాయ అధికారి సిహెచ్. పద్మ, అధికారులు మహేశ్వరి, అనూష రైతులు పాల్గొన్నారు.



## ఫోటోగ్రఫీ ఫ్రేమ్ స్టూడియో ప్రారంభం

*చింతపల్లి,24జూన్,ప్రభాతవార్త:*



ఫోటో ప్రేమికులకు అందమైన ఫోటో ఫ్రేమ్‌లను ఐదు నిముసాల్లో అందించడంకోసం చింతపల్లిలోని సంద్య డిజిటల్ ఫోటోగ్రఫీ అండ్ స్పెషల్ ఫోటో ఫ్రేమ్ షాపును మంగళవారం అంబేద్కర్ చౌరస్తా ఎదురుగా ఉన్న సంద్య ఫోటో ఫ్రేమ్ ప్రొప్రైటర్ తోటపల్లి రామకృష్ణ ప్రారంభించారు హైద్రాబాద్‌కు వెళ్లాల్సిన అవసరం లేకుండానే ఎంత పెద్ద సైజ్ ఫోటోనైనా 5 నిముషాల్లో ప్రింట్ మిషన్ ద్వారా అందించడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని మండల ఫోటోగ్రాఫర్స్ ఫోటో ప్రేమికులు వినియోగించుకోవాలని తెలిపారు.

## బిటి 3 పత్తి విత్తనాలు వేయకుండా ఊరును కాపాడుకోండి..



*చింతపల్లి,24జూన్,ప్రభాతవార్త:*

బిటి 3 పత్తి విత్తనాలు రైతులు సాగుచేయవద్దని, ఇవి విష పూరితమేకాకుండా భూసారాన్ని క్షీణింపజేస్తాయని, వాటిని వేయకుండా ఊరును కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మండల వ్యవసాయ అధికారిణి శ్రావణ కుమారి పేర్కొన్నారు. కొంతమంది రైతులకు బిటి 3 విత్తనాలు వేస్తే మంచి దిగుబడి వస్తుందని, కలుపురాదని మభ్యపెట్టి గ్రామంలో ఉండి ఎవరికీ తెలియకుండా రాత్రిపూట, ఉదయం దొంగతనంగా రైతులకు అంటగడుతున్నారన్నారు. బిటి 3 విత్తనాలవల్ల ఉపయోగం దేవుడెరుగుగాని ఊరికే క్యాన్సర్ వస్తుందని, పత్తి విత్తనాలు వేసినవారికి ఆరోగ్యం పాడవుతుందని అన్నారు. కూలీలు 300వందల రూపాయల కూలీ కోసం వెళితే లక్షల రూపాయలు ఖర్చు చేసుకోవాల్సివస్తుందని హెచ్చరించారు. పత్తి తీయడానికి వెళ్లిన కూలీల చర్మం దురద వచ్చి స్కిన్ క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని, ప్రతి కూలీ బిటి 3 విత్తనాలు పెట్టడానికి రైతులు ఎవరు పిలిచినా వెయ్యిరూపాయల కూలీ ఇస్తామన్నా వెళ్లవద్దని ,ఆరోగ్యం పాడు చేసుకోవద్దని అన్నారు. ఇప్పటికే వేసినవారి పొలం మందువేయడానికికానీ, పత్తి తీయడానికిగానీ ఎవరూ వెళ్లవద్దని, వెళ్లి ఆరోగ్యం పాడు చేసుకోవద్దన్నారు.

ఇలాంటి దొంగలు స్వలాభంకోసం ఊరిని నాశనం చేయడానికి కొందరు మాయమాటలు చెపితే వినే రైతులను టార్గెట్ చేసుకుని అమ్ముతారని ,ఇలాంటివారు మీ ఊరిలో ఉంటే అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్ ,పోలీస్‌వారికి తెలియపరచాలని కోరారు. బిటి 3పేరుతోగానీ, లూజ్ విత్తనాలపేరుతోగానీ ఎవరైనా డీలర్లు లేదా ఇతరులు విత్తనాలు విక్రయిస్తే వారిపై కఠినచర్యలు తీసుకుంటామన్నారు. మార్కెట్‌లో 40 నుండి 50రకాల పత్తి విత్తనాలు ఉన్నపుడు ప్రభుత్వ అనుమతితో విత్తనషాపులో పెట్టి కంపెనీవారు అమ్ముకుంటారు, బిల్ ఇస్తారు కానీ బిటి 3 పత్తివిత్తనాలు ప్రభుత్వం నిషేధించిందంటే రైతులు అర్థం చేసుకోవాలని వాటివల్ల మానవాళికి ఎంత ప్రమాదం ఉందోనని. అందుకే సామూహికంగా రైతులందరూ ఇలాంటి బిటి 3 పత్తి విత్తనాలు అమ్మేవారు ఉంటే వారికి సహకరించవద్దని, మీ ఊరును మీరే కాపాడుకోవాలని శ్రావణకుమారి కోరారు.

## పాఠశాల ముందు మురుగు నీరు .. పరిష్కారం చూపండి...

*చింతపల్లి,24జూన్,ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని డబుల్ బెడ్‌రూం ఇండ్లనుండి వచ్చే డ్రైనేజీ నీరు సమీపంలోని ఆదర్శ పాఠశాల (మోడల్ స్కూల్) ఆవరణలోకి చేరుతోంది. పాఠశాల ముందు ఉన్న డ్రైనేజీలో మురుగు నీరు ముందుకు వెళ్లడంలేదు. దీంతో పాఠశాల ఆవరణలోకి మురుగు నీరంతా ప్రవహిస్తోంది. మురుగునీరు నిలిచి ఉపాధ్యాయులు, విద్యార్థులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఇళ్లనుంచి వచ్చే మురికి నీరు పేరుకుపోయి దుర్గంధం వెలువడుతోంది. ఇళ్ల నిర్మాణాలు చేసినప్పుడు మోరీలు ఏర్పాటు చేసినప్పటికీ అవి మట్టితో కూరుకుపోయి నీరు వెళ్లే దారి లేకపోవడంతో అవి పాఠశాల ముందు నిలిచిపోయాయి. దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాఠశాల ముందుభాగం అపరిశుభ్రంగా మారింది. దీనిపై పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందించడంలేదని కాలనీవాసులు, పాఠశాల ఉపాధ్యాయులు వాపోయారు. పాఠశాల లోపలికి వెళ్లాలంటే మురుగునీరు దాటాల్సిందేనని విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. మరోవపై నెలల తరబడి మురుగునీరు నిల్వ ఉండి దోమలు వృద్ధిచెంది విద్యార్థులు రోగాలబారిన పడే అవకాశం ఉంది. అధికారులు స్పందించి మురుగునీరు పాఠశాల ఆవరణలోకి రాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## జడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు ఎన్ఆర్ఐ ఆర్థిక సహాయం



*చండూరు,24జూన్,ప్రభాతవార్త:*

జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుతూ ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అమెరికాలో స్థిరపడిన నంద్యాల కిరణ్‌కుమార్‌రెడ్డి 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. గత పదవ తరగతి ఫలితాల్లో స్కూల్‌టాపర్‌గా నిలిచిన సరిపల్లి మౌనికకు రూ.5వేలు, ఎన్ఎంఎంఎస్ పరీక్షలో ఎంపికైన రాఘవేంద్రకు రూ.5వేల చొప్పున పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎడ్ల భిక్షం అందజేశారు. కనగల్ మండలం రాయిబావిగూడెంకు చెందిన నంద్యాల కిరణ్‌కుమార్‌రెడ్డి అమెరికాలో స్థిరపడ్డారు. తనకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయుడు బొమ్మరబోయిన సైదులు ద్వారా నగదు బహుమతిని పంపించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వారిని అభినందించారు. విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు కట్ట మమత, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

*చండూరు,24జూన్,ప్రభాతవార్త:*



మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన చండూరు మున్సిపాలిటీలో చోటు చేసుకుంది. ఎస్ఐ ఎన్ నర్సింగ్ వెంకన్నగౌడ్ తెలిపిన వివరాల ప్రకారం చండూరు మున్సిపాలిటీ 2వ వార్డులోని సర్దార్ కాలనీకి చెందిన అన్నపురెడనఇడ మహేష్(30) అనే వ్యక్తి గత కొద్దిరోజులుగా మద్యానికి బానిసై, తన స్నేహితులవద్ద డబ్బులు అప్పుగా తీసుకున్నాడు. అప్పులు ఎక్కువై మానసికంగా బాధపడుతూ సోమవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్య పాల్పడినట్లు, గమనించిన మహేష్ తండ్రి వెంటనే నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా, చికిత్స పొంతుతూ అదేరోజు రాత్రి మృతి చెందినట్టు తెలిపారు. మృతుని తండ్రి అన్నపురెడ్డి నరసింహ ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసుకున్నట్ట ఎస్ఐ తెలిపారు.

## రైతు భరోసా సంబరాలు



*చింతపల్లి,24జూన్,ప్రభాతవార్త:*

ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు 9 రోజుల్లోనే 9 వేల కోట్ల రూపాయలను రైతు భరోసాకింద రైతులకు వారి బ్యాంకు ఖాతాల్లో జమచేసినందుకు రైతులు మంగళవారం మండల కేంద్రంలోని రైతువేదికవద్ద పటాకులు పేల్చి సీట్లు పంపిణీ చేసి రైతు భరోసా సంభరాలు ఘనంగా జరుపుకున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్‌ద్వారా ముఖాముకి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ముచ్చర్ల యాదగిరి, మాజి ఎంపిపి కొండూరు భవాని పవన్ కుమార్, వైస్ ఎంపిపి యాదిగౌడ్ ,కాంగ్రెస్ నాయకులు రహీం, దాసరి రాజు, మాజీ కోఆప్షన్ రియాజ్, పోలె రాములు, కురుమేటి కృష్ణయ్య, గజ్జల వెంకట్‌రెడ్డి, బండ్ల నాగయ్య, గ్రామరైతులు, తదితరులు పాల్గొన్నారు.




## మేకలు,గొర్రెల చోరీ ముఠా అరెస్ట్



*కొండమల్లేపల్లి,24జూన్,ప్రభాతవార్త:*

గొర్రెలు, మేకల షెడ్‌లలోని గొర్రెలను వరుస దొంగతనాలకు పాల్పడుతున్న నలుగురు అంతర్ జిల్లా నిందితులను మంగళవారం కొండమల్లేపల్లి పోలీసులు పట్టుకున్నారు. దీనిపై విలేకరుల సమావేశంలో కొండమల్లేపల్లి ఇన్చార్జ్ సిఐ రాజు వివరాలను వెల్లడించారు. ఇటీవల కొండమల్లేపల్లి, నాంపల్లి, గుర్రంపోడు మండలాల్లో వరుస గొర్రెలు, మేకల దొంగతనాలు జరుగగా, దొంగతనాలకు పాల్పడిన నలుగురు వ్యక్తులను మంగళవారం పట్టుకుని విచారించగా, 32 గొర్రెలు, మేకలను దొంగిలించినట్లు ఒప్పుకున్నారని తెలిపారు. వారివద్దనుండి 2లక్షల 20వేల రూపాయలు స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించినట్లు ఇన్చార్జ్ సిఐ రాజు తెలిపారు. ఈ కేసును చేధించిన ఎస్ఐ అజ్మీర రమేష్‌నాయక్, ఐడి పార్టీ సిబ్బంది హేము నాయక్, భాస్కర్, నవీన్‌రెడ్డిలను ఇన్చార్జ్ సిఐ రాజు అభినందించారు.

## జాతీయ కుటుంబ ప్రయోజన పథకానికి దరఖాస్తు చేసుకోవాలి

*మర్రిగూడ,24జూన్,ప్రభాతవార్త:*

అర్హులైనవారు జాతీయ కుటుంబ ప్రయోజన ఫండ్(ఎన్ఎఫ్‌బిఎఫ్)కు ధరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. 18నుండి 59 సంవత్సరాలలోపు ఉన్న కుటుంబ పెద్ద మరణిస్తే ఆ కుటుంబానికి ఈ పథకంద్వారా 20వేల గ్రాంట్ మంజూరు అవుతుందని తెలిపారు. ఎప్రిల్ 12, 2017 తరువాత మరణించిన వారు, ఆపద్బంధు పొందనివారు ఈ పథకానికి అర్హులని అన్నారు. అర్హులైనవారు బ్యాంకు అకౌంట్, డెత్ సర్టిఫికెట్ ,ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు జీరాక్స్‌లతో తహసీల్దార్ కార్యాలయంలో ధరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు.

## అనారోగ్యంతో చికిత్స పొందుతున్న వ్యక్తికి ఆర్థిక సహాయం



*మర్రిగూడ,24జూన్,ప్రభాతవార్త:*

మర్రిగూడ మండలంలోని ఇందుర్తి మేటి చందాపురం గ్రామానికి చెందని ఊరుపక్క మల్లయ్య అనారోగ్య కారణంతో హైద్రాబాద్‌లోని చిన్మయి హాస్పిటల్‌లో చికిత్స పొందుతుండగా, విషయం తెలుసుకున్న బిఆర్ఎస్‌పార్టీ జిల్లా నాయకులు చెరుకు లింగం గౌడ్ 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నామాపురం మాజీ ఎంపిటిసి సరిత నాగేష్, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు ఐతగోని అశోక్ గౌడ్, సరంపేట గ్రామశాఖ అధ్యక్షుడు రావుల గిరిగౌడ్, మండల సీనియర్ నాయకులు లపంగి భిక్షం, వీలమల్ల శివగౌడ్, ఊరుపక్క ముత్యాలు పాల్గొన్నారు.

# అందుబాటులో లేకుంటే కఠిన చర్యలు

## ప్రభుత్వ ఆస్పత్రులు, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలలో డాక్టర్లు, సిబ్బంది తీసుకుంటా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నకిరేకల్. ప్రభాత వార్త. జూన్ 24** మంగళవారం ఆమె నల్గొండ జిల్లా, నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలోని ప్రాంతీయ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శోభారాణి అందుబాటులో లేకపోవడం ,పలు గదులకు తాళాలు వేసి ఉండడం పట్ల కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కాదని, ఏరియా ఆసుపత్రి అని, అందువల్ల డాక్టర్లు, సిబ్బంది 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండాలని, ఎమర్జెన్సీ కేసులు వచ్చినప్పుడు వెంటనే వైద్యం అందించే విధంగా సిద్ధంగా ఉండాలని అన్నారు .రాష్ట్ర ప్రభుత్వం 3 కోట్ల రూపాయలు వెచ్చించి నూతన ఆస్పత్రి భవనాన్ని నిర్మిస్తున్నదని దానిని సద్వినియోగం చేసుకునే విధంగా సేవలు అందించాల్సిన బాధ్యత వైద్యులు, సిబ్బంది పై ఉందని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓపి, ఏఎన్,సీ అడ్మిషన్ అన్ని



రకాల రిజిస్టర్ లను పరిశీలించారు. ఆస్పత్రి సమయ పట్టిక అడగడమే కాకుండా, మంగళవారం ఎన్ని అడ్మిషన్స్ అయ్యారని అడగగా, డ్యూటీ డాక్టర్ మమత 31 అడ్మిషన్స్ అయినట్లు జిల్లా కలెక్టర్ కు తెలిపారు. ఫార్మసిస్ట్, క్యాజువాలిటీ, పురుష,మహిళ,అత్యవసర వార్డులు, మందుల స్టాకు ను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ వెంట నల్గొండ ఆర్డిఓ వై.అశోక్ రెడ్డి, తహసిల్దార్ జమీరుద్దీన్ తదితరులు ఉన్నారు.







# టి ఎస్ ఆర్ టి సి సూర్యాపేట డిపో వారి విన్నపం

*ప్రభాత వార్త నకిరేకల్ జూన్ 24*

సూర్యాపేట డిపో నుండి హైదరాబాదుకు ఎలక్ట్రిక్ బస్సులు వయా నకరేకల్ నార్కెట్పల్లి చిట్యాల చౌటుప్పల్ నందు స్టాప్ ఉన్నది. ఇట్టి డీలక్స్ ఎలక్ట్రికల్ బస్సులు నకిరేకల్ నుండి ఉదయం 6 6:40 7:40 8:40 9:40 10 40 11:40 12:40 15:40 16:40 17:40 18 :10 19 :10 20 :10 బయలుదేరును. హైదరాబాదు నుండి సూర్యాపేట వేళలు డీలక్స్ బస్సులు వేళలు ఉదయం 4:00 ఐదు గంటల 15 నిమిషాలు 645 1040 11:40 12:40 13 40 14 40 15: 40 18 :25 19 :25 నిమిషాలు 20 :45 21: 45 నిమిషాలు మరియు సూర్యాపేట నుండి దేవరకొండ వరకు నాలుగు ఎలక్ట్రిక్ బస్సులు ఎక్స్ప్రెస్ బస్సులు అయ్యా నకిరేకల్ తాటికల్ నల్లగొండ ద్వారా 8 ట్రిప్స్ నడపబడుచున్నవి, ఇట్టి బస్సులలో మహాలక్ష్మి స్కీమ్ మహిళలకు ఉచిత అనుమతి కలదు. వయా కట్టంగూరు నుండి నల్గొండకు ఐదు ఎలక్ట్రిక్ బస్సులు ఎక్స్ప్రెస్ 20 ట్రిప్పులు నడపబడును, ఇట్టి అవకాశాన్ని ప్రయాణికులు వినియోగించి వినియోగించుకోగలరని సూర్యాపేట డిపో మేనేజర్ తెలియపరిచారు, ప్రతి నెల 14 15 16 తారీకులలో విద్యార్థులకు వికలాంగులకు నకరేకల్ బస్టాండ్ నందు బస్ పాసులు ఇవ్వబడును, విద్యార్థులు అట్టి తేదీలలో వారి బస్సు పాసులు తీసుకోగలరని మనవి. డిపో మేనేజర్.

# అధిక ధరలకు అమ్ముతున్న డిపాల్ స్కూల్ యాజమాన్యం

## ట్రేడ్ లైసెన్స్ లేకుండా అమ్ముతున్న సిబ్బంది....!! స్కూలుకి పంపాలంటే భయపడుతున్న విద్యార్థి తల్లిదండ్రులు....!!



Telangana
Customer Name
Mobile No.
Bill No.
KETHEPALLY

3rd Class Books Price List — 2025-26

| S.NO | SUBJECT | | Price Rs |
|---|---|---|---|
| | | | 679.90 |
| 1 | Semester-1 | | 679.90 |
| 2 | Semester-2 | | 132.00 |
| 3 | Computer | | 150.00 |
| 4 | Value education | | 95.00 |
| 5 | Colouring Book | | 145.00 |
| 6 | Telugu copy writing | | 95.00 |
| 7 | Hindi Sulekha | | 95.00 |
| 8 | Table | | 134.90 |
| 9 | Hindi Text Book | | 2,206.70 |
| | Note Books | | |
| 1 | 140 pgs Crown UR/2 | 2x47/- | 94.00 |
| 2 | 140 pgs Crown FR/6 | 6x47/- | 282.00 |
| 3 | 140 pgs Crown BR/2 | 2x47/- | 94.00 |
| 4 | 140 pgs Crown DR/2 | 2x47/- | 94.00 |
| 5 | 140 pgs Crown SR/1 | 1x47/- | 47.00 |
| 6 | Brown Covers-25 | 25x6/- | 150.00 |
| | | | 761.00 |
| | Grand Total Amount Rs. | | 2,967.70 |

Amount paid by customer
Billing Executive Signature
Help Line Nos 7995551101 02
Goods once sold will not be taken back or Exchange



**ప్రభాతవార్త కేతేపల్లి జూన్ 24** కేతేపల్లి మండల పరిధిలోని సెంట్ ఆన్స్ డిపాల్ స్కూల్ యాజమాన్యంస్కూల్ యాజమాన్యంపై తగు చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రుల ఆవేదన. నర్సరీ పిల్లవాడికి బుక్స్ కి 1,653 రూపాయలు ఎమ్మార్పీ ప్రింట్ రేటు తీసుకుంటున్నారు, ఎల్కేజీ విద్యార్థికి 3,009 రూపాయలు తీసుకుంటున్నారు మూడవ తరగతి విద్యార్థికి పుస్తకాలు నోట్ బుక్స్ కలిపి 6000 తీసుకుంటున్నారు, పదవ తరగతి విద్యార్థికి బుక్స్ కి 5243 రూపాయలు తీసుకుంటున్నారు, స్కూల్ ఫీజు హాస్టల్ ఫీజు ఎక్కువ రేటు చెప్పడంతో తల్లిదండ్రులు పిల్లలను చదివించడానికి ఇబ్బంది పడుతున్నారు. అధికారులు తక్షణమే స్పందించి వీరిపై తగు చర్యలు తీసుకోవాలని విద్యార్థులు తల్లిదండ్రులు కోరుచున్నారు

# మద్యం గొలుసు దుకాణాలను మూసి వేయించాలి

**చిట్యాల, జూన్ 24, ప్రభాతవార్త**



మున్సిపాలిటీలో మద్యం గొలుసు దుకాణాలను మూసివేయాలని తెలంగాణ మలి దశ ఉద్యమ నాయకుడు, బిజెపి నాయకుడు కూనూరు సంజయ్ దాస్ సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు. పట్టణంలో వివిధ వార్డులలో విచ్చలవిడిగా మద్యం బెల్ట్ షాపులు వెలవడంతో రాత్రి పగలు అనే తేడా లేకుండా నిరంతరం మద్యం సరఫరా కావడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దేవాలయంలో ప్రార్థన మందిరాలు పాఠశాలలో సమీపంలోనే ఈ గొలుసు దుకాణాలు నడుస్తున్నాయని, స్థానిక వైన్సులో కూడా లభించని బ్రాండ్లు ఈ గొలుసు దుకాణం లభిస్తున్నాయని అన్నారు. వైన్ షాప్ పక్కన సిట్టింగ్ ఏర్పాటు చేయకు ప్రభుత్వం అనుమతులు తీసుకోవచ్చు కానీ కాలనీలలో నివాస ప్రాంతాలలో బెల్ట్ షాపులలో సిట్టింగ్ ఏర్పాటు చేసి ప్రజలను ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా ఎక్సైజ్, పోలీస్ అధికారులు స్పందించి మద్యం గొలుసు దుకాణాలపై చర్యలు తీసుకోవాలని లేనట్లయితే పట్టణంలోని వివిధ పార్టీల నాయకులు, యువజన సంఘాలు, మహిళలతో కలిసి ప్రత్యక్ష ఉద్యమ కార్యాచరణ చేపడతామని హెచ్చరించారు. మద్యం గొలుసు దుకాణాలను మూసివేయడం కోసం రాజకీయాలకతీతంగా అందరూ కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు.

# సార్లు మీకు కాళ్లు మొక్కుతా ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వండి

## ఒంటరి మహిళ చింత స్వరూప....!!





**ప్రభాతవార్త కేతేపల్లి జూన్ 24** కేతేపల్లి మండలం చీకటి గూడెం ఎస్సీ గ్రామానికి చెందిన చింత స్వరూప ఒంటరి మహిళ 35 సంవత్సరాలు ఇద్దరు పిల్లలతో గ్రామంలో కూలి పనులు చేసుకుంటూ జీవనోపాధి సాగిస్తున్న స్వరూప ఇందిరమ్మ ఇండ్లకు దరఖాస్తు పెట్టుకోగా ఆమె పేరు రాకుండా చేసిన స్పెషల్ ఆఫీసర్, కార్యదర్శి, అధికారులపై తగు చర్యలు తీసుకోవాలని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదవారికి ఇండ్లు ఇస్తున్నారని సర్వే చేసి ప్రభుత్వం చెబుతున్నప్పటికీ ఇందిరమ్మ ఇండ్లు పక్క దారి పట్టిస్తున్నారు, చీకటి గూడెం లో నిరుపేదలకు ఇండ్లు ఇవ్వాలని గవర్నమెంట్ 22 ఇండ్లు మంజూరు చేసింది, జనాభా 1500 జనాభా, ఉన్న గ్రామం, ఎలక్షన్ ఓటింగ్ 1100 ఉన్న చిన్న గ్రామం. బీసీ వాళ్లకి 14 ఇండ్లు వచ్చాయి ఎస్సీ మాదిగ వాళ్లకి 8 ఇండ్లు వచ్చాయి. మరో బాధితురాలు మాతంగి పుష్ప 35 సంవత్సరాలు వ్యవసాయ కూలి పనులు చేసుకుంటూ జీవనాధారం సాగిస్తుంది, ఇందిరమ్మ ఇండ్లకు దరఖాస్తు చేసుకోగా పేరు నమోదు చేయలేదు, అని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేస్తుంది, చీకటి గూడెం గ్రామంలో ఏడో ఎకరాల పైన ఉన్న వ్యవసాయదారులకు ఇందిరమ్మ ఇండ్లు ఎలా ప్రకటిస్తారు. మాకు తినడానికి తిండి లేకుండా జీవిస్తున్నాము మాకు వ్యవసాయ భూములు లేవు, ఇండ్లు లేక దరఖాస్తు చేసుకుంటే మా పేరు రాయలేదు, వీరిపై అధికారులపై తగు చర్యలు తీసుకోవాలని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# రైతుల కన్నులలో ఆనందం

*నార్కట్పల్లి ప్రభాతవార్త జూన్ 24*




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల కొరకే అని రైతుల కాళ్లలో ఆనందం చూడడమే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్షమని, నార్కట్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఊశయ్య అన్నారు, రైతు వేదిక లో రైతుల సంబరాలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 9రోజులో 9వేల కోట్లు రైతుల ఖాతాలో జమ చేసిన ప్రజా ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వం, రైతు సంక్షేమానికి పెద్ద పీట అని స్థానిక నార్కెట్పల్లి రైతు వేదిక లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్న. అన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక ఎం ఆర్ ఓ వెంకటేశ్వర్ల. చిట్యాల మార్కెట్ కమిటీ వైసెచైర్మెన్ ఐతారాజు యాదయ్య, మాజీ ఎంపీటీసీ పాశం శ్రీనివాస్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ దుద్ధిమెట్ల సత్తయ్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు జేరిపోతుల భరత,రైతులు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# ఫలితాలు ఆధారత విద్యపై అధ్యాపకులకు శిక్షణ.



**నార్కట్పల్లి ప్రభాతవార్త జూన్ 24** ఇంటర్నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ క్వాలిటీ అక్రిడేషన్ సంస్థ ఆధ్వర్యంలో డాక్టర్ టి రవీందర్ రెడ్డి సారథ్యంలో మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ అధ్యాపకులకు ఫలితాలు ఆధారిత విద్య మూల్యాంకన మెలుకువలు పై శిక్షణ ఇచ్చారు. సులభ తరమైన మూల్యాంకనం కొరకు అనేక మ్యాట్రిక్స్ వినియోగం సవివరంగా తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో ఉపకులపతి ఆచార్య కాజా అల్తాఫ్ హుస్సేన్, ఆచార్య కొప్పుల అంజిరెడ్డి, డా జయంతి, ప్రిన్సిపాల్ డా కె ప్రేమ్సాగర్, అరుణప్రియ, సుధారాణి, రమణారెడ్డి, తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

# వినియోగదారులకు స్వచ్ఛమైన ఆహారాన్ని అందించాలి



**చిట్యాల, జూన్ 24, ప్రభాతవార్త** వినియోగదారులకు స్వచ్ఛమైన, కల్తీలేని ఆహారాన్ని అందించాలని లేనట్లయితే తగు చర్యలు తీసుకుంటామని మున్సిపల్ అధికారులు హోటల్ యజమానులకు ఆదేశించారు. ఆహారాన్ని నిల్వవించాలని హెచ్చరించారు. మంగళవారం మున్సిపాలిటీ నుండి పలు హోటలలో తనిఖీలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ శ్రవణ్, వార్డ్ ఆఫీసర్ సురేష్, మున్సిపల్ సిబ్బంది తదితరులున్నారు.




# రైతు భరోసా సంబరాల్లో పాల్గొనేందుకు జిల్లా నుండి బయలుదేరిన రైతులు

### జిల్లా కలెక్టరేట్ వద్ద వాహనాలకు జెండా ఊపి ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ కలెక్టరేట్ జూన్ 24, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమంలో భాగంగా ప్రవేశ పెట్టిన"రైతు భరోసా" పథకం కింద కేవలం 9 రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా 9,000 కోట్ల రూపాయలను రైతుల ఖాతాలలో జమ చేసిన సందర్భాన్ని పురస్కరించుకొని మంగళవారం హైదరాబాద్ లో నిర్వహిస్తున్న "రైతు భరోసా సంబరాలలో" పాల్గొనేందుకు జిల్లా నుండి బయలుదేరి వెళుతున్న రైతుల వాహనాలకు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జెండా ఊపి ప్రారంభించారు. సుమారు 200 మంది రైతులు జిల్లా నుండి హైదరాబాదులో నిర్వహిస్తున్న "రైతు భరోసా" రైతు సదస్సుకు హాజరయ్యేందుకు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధనపు కలెక్టర్ జే .శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, జిల్లా ఉద్యాన శాఖ డిడి అనంతరెడ్డి, వ్యవసాయ తదితరులు హాజరయ్యారు.



# జులై 9 సార్వత్రిక సమ్మె జయప్రదం చేయండి

### యజమానులకు నోటీస్



**నల్గొండ టౌన్ జూన్ 24, ప్రభాత వార్త:** కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జూలై 9న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలని తెలంగాణ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య పిలుపునిచ్చారు మంగళవారం ఆ యూనియన్ ఆధ్వర్యంలో పవర్లూమ్ వీవర్స్ అసోసియేషన్ నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి రాపోలు చంద్రశేఖర్ కు సమ్మె నోటీసు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక హక్కులను కాలరాయడానికి దూకుడు పెంచిందని అన్నారు. పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలన్నింటి రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లు గా తీసుకువచ్చిందని దీని ద్వారా కార్మికులు కట్టు బానిసలుగా మారే పరిస్థితి ఏర్పడిందన్నారు. సంఘం పెట్టుకునే హక్కు, యజమానులతో భేరసారాలాడే హక్కు, పనిగంటలు, కనీస వేతనాలు, పిఎఫ్, ఈఎస్ఐ, తదితర హక్కులన్నీ హరింపబడతాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిత్యవసర వస్తువులు ధరలు పెంచి సామాన్యుడు జీవించలేని స్థితికి తీసుకు వచ్చిందని అన్నారు. ప్రజలు పోరాటాల వైపు రాకుండా మతం పేరుతో ప్రజలను చీల్చి తన దోపిడిని కొనసాగిస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెలో పవర్లూమ్ కార్మికులు, జూలై 9న పనిబంద్ చేసి సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) పద్మనగర్ అధ్యక్షులు గంజి నాగరాజు, ఐ డి ఏ ఆర్జలవాయి అధ్యక్షుడు పెండెం బుచ్చి రాములు, కార్యదర్శులు సూరపల్లి భద్రయ్య, దేవులపల్లి గిరిబాబు, మహిళా విభాగం కార్యదర్శి మిర్యాల శ్రీవాణి, గంజి చంద్రయ్య, కర్నాటి శ్రీరంగం తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రమ్మ మృతదేహానికి కాంగ్రెస్ నాయకుల ఘన నివాళి

*చిట్యాల రూరల్, జూన్ 24, ప్రభాతవార్త :*





చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకురాలు, మాజీ వార్డు సభ్యురాలు ఈరటి సావిత్రమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. మంగళవారం విషయం తెలుసుకున్న టీపీసీసీ ప్రధానకార్యదర్శి దైద రవీందర్, చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం వేర్వేరుగా ఆపార్టీ నాయకులతో కలిసి ఆమె నివాసానికి వెళ్లి మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. సావిత్రమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్ధించారు. నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు నీలకంఠం లింగస్వామి, ఉపాధ్యక్షుడు ఏర్పుల వెంకటేష్, ఈరటి మహేష్, నాయకులు తెల్సూరి సైదులు, సాగర్ల నాగరాజు, ఈరటి అర్జున్, గుండెపురి తిరుమలేష్, ఈరటి సతీష్, గురు యాదయ్య, శ్రీశైలం, అంజయ్య, భిక్షం, బొడిగె ముత్తిలింగం, మాలేగామ్ తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ అంటేనే రైతు ప్రభుత్వం

*చిట్యాల, జూన్ 24, ప్రభాతవార్త*



కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు ప్రభుత్వం అని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాటన్ వెంకన్న అన్నారు. మంగళవారం స్థానిక రైతు వేదిక లో రాజా ప్రభుత్వం రైతు పండుగ కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అగ్రికల్చర్ అధికారి పగిడిమర్రి గిరిబాబు, మాజీ సింగిల్ విండో చైర్మన్ నర్రా మోహన్ రెడ్డి, బెల్లి సత్తయ్య, కృష్ణారెడ్డి, కన్నెబోయిన మాహలింగం, రేముడాల మధు తదితరులు ఉన్నారు.

# నీటి కుంటలను తలపిస్తున్న దేవరకొండ మున్సిపాలిటీ రోడ్లు

*దేవరకొండ, జూన్ 24, ప్రభాతవార్త:*





వర్షాకాలం ప్రారంభంలోనే దేవరకొండ మున్సిపాలిటీలో రోడ్లపై నీరు నిలిచి నీటి కుంటలను తలపిస్తూ వాహనదారులకు, పాదాచారులకు ఇబ్బందికరంగా మారింది. స్థానిక ఐబి, కోర్టు వద్ద ఉన్న తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ముందు రోడ్లు గుంతలుగా ఏర్పడి ఎక్కువగా నీరు నిలిచిపోవడంతో వాహనదారులు, పాదాచారులకు ప్రమాదకరంగా మారింది. కోదాడ జడ్చర్ల జాతీయ రహదారి పక్కనే ఐబి ముందు నీరు నిలిచి నీటి కుంటల కనిపించడంతో ఇదే దారిన ఎంపీడీవో, వ్యవసాయ, పంచాయతీరాజ్, మహిళ మండల సమాఖ్య, పశు వైద్యశాల, భవన నిర్మాణ కార్మికుల కార్యాలయాలతో పాటు ఆధార్ సెంటర్ మొదలగు వివిధ కార్యాలయాలకు తమ పనుల నిమిత్తం ఎక్కువగా వాహనాలు, పాదాచారుల రాకపోకలు జరుగుతుంటాయి. వర్షాకాలం ప్రారంభంలోనే ఇలా ఉంటే ముందు ముందు ఎన్ని ఇబ్బందులు పడవలసి వస్తుందోనని ప్రయాణికులు, పాదాచారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా వృద్ధులకు ఈ దారి మరింత ఇబ్బందిగా నెలకొంది. నిత్యం రద్దీగా ఉండే ఈ రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చి రోడ్ల ను సరి చేయాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు .

# రాములు కుటుంబాన్ని పరామర్శించిన బత్తు

*నార్కట్పల్లి ప్రభాతవార్త జూన్ 24*

నార్కెట్ పల్లి మండలం మండలం లోని మాండ్ర గ్రామానికి చెందిన గురిజ రాములు,తల్లి అనారోగ్యంతో మృతి చెందగా ఆమె మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబాన్ని నార్కెట్ పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు బత్తుల ఉషయ్య, వారి కుటుంబాన్ని పరామర్శించారు, ఆయన వెంట, చౌడంపల్లి మాజీ ఉప సర్పంచ్ దామెర ఉదయ కుమార్, మాండ్ర మాజీ సర్పంచ్ దొండ రమేష్, మండల నాయకులు సత్యనారాయణ రెడ్డి,జలేందర్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి,ఏ మహేష్ తదితరులు పాల్గొన్నారు

# బాలల హక్కులపై అవగాహన సదస్సు

*కట్టంగూర్,జూన్ 24, ప్రభాతవార్త,*



మహాత్మాజ్యోతిబాపూలే బాలికల విద్యాలయం కమ్మ గూడెం (చిన్న పూరి) గ్రామం కట్టంగూరు మండలం నందు బాలల యొక్క చట్టాలపై, సమస్యలపైబాల్యవివాహాలపై,పాక్సో చట్టం పర్సనల్ హైజినిక్ న్యూట్రిషన్,బాలల హక్కులపై అవగాహన కల్పించారు.ఇందులో భాగంగా బాలల పరిరక్షణ విభాగం ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎన్.రేవతి, శారదా రాణి, పద్మావతి సూపర్వైజర్,మహిళా శిశు సంక్షేమ శాఖ కావ్య, మెడికల్ ఆఫీసర్ ఆఫీసర్, సూపర్వైజర్ హెల్త్ డిపార్ట్మెంట్, ఆశ్రిత ఎన్జీఓ ఝాన్సీ, మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాల స్టాఫ్, మరియు పిల్లలు పాల్గొన్నారు.

# అర్హులైన నిరుపేదలకే ఇండ్లు ఇవ్వాలి

*కట్టంగూర్, జూన్ 24, ప్రభాతవార్త*



రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పంపిణిలో ఏమిలేని నిరుపేదలకు ఇండ్లు ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, వారితో తిరిగే వారికీ మాత్రమే ఇండ్లు ఇస్తున్నారని బిజెపి జిల్లా నాయకులు గున్నాల నాగరాజు విమర్శించారు. ఈ మేరకు మంగళ వారం కట్టంగూర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ ఇండ్ల పంపిణి కి సంబంధిన అధికారులు మళ్ళీ సర్వే చేసి అర్హులైన నిరుపేదలకు ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేసారు. ఇండ్లు ఉన్నవారికి, ఆర్థికంగా ఉన్నవారికి, ఇండ్లు ఇచ్చి ఏమి లేని నిరుపేదలకు ఇండ్లు ఇవ్వకుంటే పెద్ద ఎత్తున నిరుపేదల పక్షాన భారతీయ జనతా పార్టీ ఉద్యమిస్తుందని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి అవాస్ యోజన పథకం ద్వారా నిరుపేదల ఇండ్లకు 2 లక్షల ఆర్థిక సహాయం చేస్తుంది రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు వివరించాలని వారికీ అందించాలని కోరారు ఈ సమావేశంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ఐతగోని శివ గౌడ్, యువమోర్చ మండల అధ్యక్షులు బత్తిని నాగరాజు, పెద్ది సతీష్,కాడింగు శ్రవణ్,బొమ్మగోని నాగరాజు,అనంతుల శంకర్, చొక్కల్లా చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# పామన్ గుండ్లలో పోలీస్ కళాజాత

*కట్టంగూర్, జూన్ 24, ప్రభాతవార్త,*




జిల్లా ఎస్పీ సూచనల మేరకు మండలంలోని పామనగుండ్లలో మంగళవారం డి.టీ.ఆర్.బి. సిబ్బంది, జాగృతి పోలీస్ కళాబృందంతో కలిసి కట్టంగూర్ మండలం పామునిగుడ్ల గ్రామంలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. రోడ్డు ప్రమాదాలు, మైనర్ డ్రైవింగ్, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ప్రమాద కారకాల గురించి ప్రజలకు కట్టంగూర్ సబ్ ఇన్స్పెక్టర్ ఎం.రవీందర్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో 150 మంది సభ్యులు పాల్గొన్నారు.

## 9న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి



మఠంపల్లి. జూన్ 24 ప్రభాతవార్త.

కేంద్ర , రాష్ట్ర కార్మిక సంఘాలు స్వతంత్ర ఫెడరేషన్, అసోసియేషన్ ల జాయింట్ ప్లాటుఫాం ఆఫ్ ట్రేడ్ యూనియన్ పిలుపుమేరకు జులై 9న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఈ సమ్మెలో గ్రామపంచాయతీ కార్మికులందరూ పాల్గొనాలని సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం ఎంపీడీవో జగదీష్ కు సమ్మె నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు సయ్యద్ రన్మియా మాట్లాడుతూ జూన్ 27 మరియు జూలై 9న జరిగే సార్వత్రిక సమ్మెలో గ్రామపంచాయతీ కార్మికులందరూ పాల్గొనాలని సమ్మెను జయప్రదం చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో సైదా నాయక్ దేవదానం గురువారెడ్డి రహీం అంజయ్య సంతోషం నాగలక్ష్మి ్మ మహమూద్ మట్టయ్య కోటేశ్వరి తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా నరసింహుని నిత్య



## కళ్యాణం.

మఠంపల్లి. జూన్ 24 ప్రభాతవార్త:

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీ ్మనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి ్మ చెంచులక్ష్మి ్మ సమేత శ్రీ లక్ష్మీ ్మనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకిం చేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సం ఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్ష్మీ ్మనరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.



## రైతు భరోసా సంబరాలు

మర్రిగూడ,24జూన్,ప్రభాతవార్త:

మండలంలోని మర్రిగూడ, ఎర్రగండ్లపల్లి, డి. భీమనపల్లి రైతు వేదికల్లో రైతు భరోసా సంబరాల్లో వానాకాలం 2025 సంవత్స రానికి గాను రైతు భరోసా నిధులు వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరిగింది. సిఎం రేవంత్‌రెడ్డి రైతులతో మంగళవారం ముఖాముఖి వీడియోకాన్ఫరెన్స్ యూనిట్లద్వారా అనుసంధానం చేయడం జరిగింది. నేటి వరకు రైతు భరోసా పథకం వానాకాలం 2025-26లో మొత్తం 13504 మంది రైతులకుగాను 12728 మంది రైతులకు రూ.16.94 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జె. శ్రీనివాసులు, ఎంపిడివ మున్నయ్య, వ్యవసాయ అధికారి ఎం. సహస్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎన్. శ్రీనివాస్, మర్రిగూడ పిఏసిఎస్ చైర్మన్ పి. యాదయ్య, శివన్నగూడ ఎఫ్ఎస్‌సిఎస్ చైర్మన్ బి. నరసింహ, వ్యవసాయ విస్తరణ అధికారులు పి. విజయ్‌కుమార్,

## దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి



మేళ్లచెరువు జూన్ 24 ప్రభాతవార్త

మండలకేంద్రమైన మేళ్లచెరువులో మంగళవారం జరిగిన కార్మిక సంఘాల సమావేశంలో సిఐటియు జిల్లా కమిటి సభ్యులు వట్టెపు సైదులు మాట్లాడుతూజూలై 9వ తేది కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కార్మిక కుటుంబాలకు న్యాయం చేయాలని కోరుతూ నిర్వహించే దేశవ్యాప్త కార్మిక సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్మికుల సమస్యల గురించి చర్చించారు. ఈ సమావేశంలో కార్మిక సంఘాల నాయకులు నాగుల్‌మీరా, చిరంజీవి, రాంబాబు, రామకృష్ణ, రమేష్, రాముగౌడ్‌తోపాటు అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

## 19వ వార్డులో వంద రోజుల అభివృద్ధి ప్రణాళిక కార్యక్రమం



హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 24 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణంలోని 19వ వార్డులో మున్సిపాల్టీ అధికారుల ఆధ్వర్యంలో వంద రోజుల అభివృద్ధి ప్రణాళిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ శానిటరీ అధికారి మెరిగె అశోక్ తడిచెత్త, పొడిచెత్త వేరు చేయడం దాని ద్వారా కంపోస్ట్ ఎరువు తయారీ, పరిసరాల పరిశుభ్రత, హరితహారం ప్రాముఖ్యతను స్థానికులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వల్లపుదాసు కృష్ణగౌడ్, సైదామేస్త్రీ, వార్డు సూపర్‌వైజర్ శ్రీనివాస్. టి. నాగేశ్వరరావు, విజయలక్ష్మి, రఫీ;నాగుల్‌మీరా, వల్లపుదాసు వెంకటేశ్వర్లు, సోమయ్య, హైమావతి, నరేష్, పద్మ, నాగమణి, రవి తదితరులు పాల్గొన్నారు.

## సెల్ టవర్ నిర్మాణం వెంటనే ఆపాలి



హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 24 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణంలోని తిలక్‌నగర్ వీధిలో నివాస గృహాల మధ్య నిర్మిస్తున్న సెల్ టవర్ నిర్మాణాన్ని వెంటనే ఆపాలని కాలనీ నాయకులు కోలపూడిదయాకర్, దగ్గుపాటి బాబూరావు, అల్వాల నరేష్‌లు డిమాండ్ చేశారు. మంగళవారం సాయంత్రం సెల్ టవర్ నిర్మాణాన్ని నిరసిస్తూ స్థానికులతో కలిసిపెద్ద ఎత్తున రాస్తారోకో, ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద వర్గాలు ఉండే ప్రాంతంలో సెల్ టవర్ నిర్మించడం వల్ల గుండెజబ్బులు, చర్మవ్యాధులు, క్యాన్సర్ వంటి వ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు సెల్ టవర్ అనుమతులు రద్దు చేసి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని కోరారు. వారం రోజుల కిందట ఈ విషయంలో జిల్లా అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోలపూడి శ్రీనాథ్, మామిడి వసంత్‌కుమార్, అల్వాల ఉపేందర్, రాతికింది వీరబాబు, జగన్, శ్రీకాంత్, వినోద్, వెంకమ్మ, నర్సమ్మ, మమత, కరణమ్మ, లింగమ్మ, సుజాతరాణి, అన్నమ్మ, రత్తమ్మ, ఇజ్రాయిల్, ఇమ్మానియేల్, బెంజి, శవలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీహనుమా చాలీసా పారాయణములు



మేళ్లచెరువు జూన్ 24 ప్రభాతవార్త

స్థానిక శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో, శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవిభూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీకోదండ రామాలయంలో మంగళవారం సందర్భంగా హను మా చాలీసా పారాయణములు, సింధూరంతో అలంకరణ, తమలపాకులతో అభిషేకములు, అర్చనలు, మంగళహారతులు, దైవనామ స్మరణ భజనలు, కీర్త నలు, గుడి సేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో శెట్టి రాజకుమార్, సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, బట్టర్ శేషు, స్వర్ణ యాజి వెంకటనారాయణ, వామదేవ శివా చార్య, మారేపల్లి పవన్‌కుమారాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## వైభవంగా శివపార్వతుల గ్రామోత్సవం, రథోత్సవం



మేళ్లచెరువు జూన్ 24 ప్రభాతవార్త

గ్రామ పురవీధులలో మంగళవారం శివపార్వతుల గ్రామోత్స వములు, రథోత్స వములు, మేళతాళములతో, భజన కోలాటములతో ఊరేగింపు కార్యక్రమాలువైభవంగా జరిగాయి. సమృద్ధిగా వర్షాలు కురవాలని, పాడి పంటలు పుష్కలంగా లభించాలని స్వామివారికి, అమ్మవారికి ప్రత్యేక అర్చనలు, అభిషేకములు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ఆలయ చైర్మన్ చాగంరెడ్డి శంభిరెడ్డి, కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధ నుంజయశర్మ, చాగంరెడ్డి గోవిందరెడ్డి, బండారుపల్లి రామకృష్ణ, కాకునూరు భాస్కర్‌రెడ్డి, బోగాల కొండారెడ్డి, గజ్జెల శంకర్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, కమతం శ్రీనివాసరావు, సుంకరబోయిన చందర్‌రావుతోపాటు ధర్మకర్తలు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్కూల్ బ్యాగులు బహుకరణ



మేళ్లచెరువు జూన్ 24 ప్రభాతవార్త

మండలంలోని నల్లబండగూడెం ప్రాథమిక పాఠశాలలో మంగళవారం విద్యార్థులందరికీ స్థానికులైన కష్టాల కరుణ దంపతులు స్కూల్‌బ్యాగులు, ప్లేట్లు, గ్లా స్‌లు, పెన్నులు, పెన్సిళ్లు, వాటర్ బాటిల్స్ బహుకరించారు. ఈ కార్యక్రమాలలో గ్రామ కార్యదర్శి బండి రామకృష్ణ, ప్రధానో పాధ్యాయులు కాసర్ల రమేష్, నాగరాజు, నాగేశ్వరమ్మతోపాటు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సున్నా నమోదు పాఠశాల పునః ప్రారంభం

. జూన్ 24 ప్రభాతవార్త: మిర్యాలగూడ

మండలం రుద్రారం ప్రాథమిక పాఠశాలను మంగళవారం పునః ప్రారంభించినట్లు మండల విద్యాధికారి లావూరి బాలు తెలిపారు. స్థానికంగా ఆయన మాట్లాడుతూ విద్యాహక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలుపరిచే కార్యక్రమంలో భాగంగా రాష్ట్రప్రభుత్వం, విద్యాశాఖ సమన్వయంతో నిర్వహించిన ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమంతో బడి ఈడు పిల్లలందరినీ సమీకరించే కార్యక్రమంలో భాగంగా గత రెండేళ్లుగా సున్నా నమోదు తో మూతపడిన ప్రాథమిక పాఠశాలలో పదిమంది విద్యార్థులతో పునః ప్రారంభించినట్లు తెలిపారు. పాఠశాలకు ఒక ఉపాధ్యాయుడిని కేటాయించడంతోపాటు, మధ్యాహ్న భోజన ఏజెన్సీ నియమించడం జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల పటిష్టత కొరకు అందరి సహకారంతో



మౌలిక వసతుల కల్పన, సుశిక్షి తమైన అధ్యాపక బృందం అందిస్తున్న మంచి విద్యను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మన ఊరి బడిని మనమే కాపాడుకోవాలనే లక్ష ్యంతో గ్రామస్తులందరూ ప్రభుత్వ పాఠశాలల్లోనే తమ పిల్లల్ని చేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు వేణుధర్, సిఆర్పి నర్సయ్య. నాయకులు బొడ్డు నరేష్

## విద్యార్థుల నమోదు ప్రక్రియను నిరంతరం కొనసాగించాలి

త్రిపురారం. ప్రభాతవార్త:



ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న పలు సౌకర్యాలు తెలియజేయడంతో పాటు ఖీమన ఊరి బడిని మనమే కాపాడుకుందాం ఖీఅనే లక్ష ్యంతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు ప్రక్రియను నిరంతరం కొనసాగించాలని ఎంపీడీవో కున్ రెడ్డి విజయ కుమారి అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరం లో అన్ని యాజమాన్యాల పరిధిలో పనిచేస్తున్న పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలపై ప్రజలకు నమ్మకం కలిగించేలా ఉపాధ్యాయులు చిత్తశుద్ధితో ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆకర్షణీయమైన కృత్య దార బోధన ద్వారా నాణ్యమైన గుణాత్మకమైన ఆంగ్ల మాధ్యమ విద్యను అందించాలన్నారు. అదేవిధంగా చదువులు వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేకమైన దృష్టి సారించి మెరుగైన ఫలితాలు సాధించాలన్నారు. పాఠశాల ఆవరణ, బయట పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతోపాటు ఎలాంటి పిచ్చి మొక్కలు, వ్యర్థాలు లేకుండా చూడాలన్నారు. ప్రభుత్వం మార్గదర్శకాల మేరకు మధ్యాహ్న భోజన పథక నిర్వహణ నిర్దేశిత మెనూ ప్రకారం పకడ్బందీగా అమలు పరచాలని, వంటగది, వంట సరుకులను, పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకంలో నీటి సంరక్షణకు ఇంకుడు గుంతల ఏర్పాటు, సామాజిక పారిశుధ్య అమలులో భాగంగా మరుగుదొడ్ల నిర్మాణం, న్యూట్రి గార్డెన్ తో పాఠశాల ఆవరణలోనే సేంద్రియ పద్ధతిలో కూరగాయల సాగు, పాఠశాల ఆవరణ ఖా ళీ ప్రదేశంలో 100 మొక్కలను నాటి వాటిని సంరక్షి స్తే వాచర్ కు మస్టర్ ప్రకారం గరిష్ట వేతనం చెల్లిస్తారన్నారు. అదేవిధంగా ప్రత్యేక అవసరాలపిల్లలకు కొరకు ఏర్పాటు చేసిన భవిత కేంద్రాలలో ఫిజియోథెరఫి పాటు విద్యను అభ్యసించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులందరికీ ప్రస్తుతం అందించిన ఒక జత ఏకరూప దుస్తుల తో పాటు మరో జతను కూడా త్వరలో అందించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రమావత్ ర వినాయక్, ఏపీ ఓ. శ్యామల, ఏపిఎం అశోక్, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు ఉమ్మడి సైదిరెడ్డి, చల్లా రవి కుమార్ యాదవ్, కందుకూరి బాబు, వెంకటేశ్వర్లు, వరమ్మ, సక్కు నాయక్ హనుమా నాయక్, అశోక్, పల్లా రమణమ్మ, లత, సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

## బత్తుల కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్

..నూతనకల్.. జూన్ 24 ప్రభాతవార్త..



మండల పరిధిలోని వెంకేపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిలు గౌడ్ మాతృమూర్తి బత్తుల యశోద ఇటీవల మృతి చెందగా మంగళవారం వారి చిత్రపటానికి తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మున్న మల్లయ్య యాదవ్, నాయకులు మందడి సోమిరెడ్డి, బత్తుల విద్యాసాగర్, మహేశ్వరం మల్లికార్జున్, కొచ్చర్ల బాబు, రేసు వెంకటేశ్వర్లు మొగుళ్ళ వెంకన్న , బత్తుల విజయ్ కుమార్, శీలం మహేష్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

తుంగతుర్తి, జూన్ 24, ప్రభాతవామ్తండల పరిధిలోని గానుబండ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకు డు పంజాల సోమయ్య ఇటీవల ప్రమాదవశాత్తు తాటిచెట్టు పై నుంచి జారిపడిమరణించగా మంగళవారం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ దశదిన కార్యక్రమానికి హాజరై సోమయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులు పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, మాజీ వైస్ ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం యాదవ్, జిల్లా నాయకులు కేతిరెడ్డి గోపాల్ రెడ్డి, గుండగాని రాములు గౌడ్, గుండగాని కిరణ్, దుర్గయ్య, శ్రీహరి, తునికి సాయిలు, సోమయ్య బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## అంబరాన్నంటిన రైతు భరోసా సంబరాలు

.నూతనకల్.. జూన్ 24 ప్రభాతవార్త.



.తెలంగాణలో వ్యవసాయం దండుగ కాదు పండుగలా చేయాలన్న ఆలోచనతోనే రికార్డ్ స్థాయిలో తెలంగాణ చరిత్రలోనే తొమ్మిది రోజులలో 9 వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాలో జమచేసి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చరిత్ర సృష్టించారని పిఎసిఎస్ చైర్ పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని దిర్శనపల్లి గ్రామంలోని రైతు వేదికలో తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రైతు నేస్తం, రైతు భరోసా సంబరాలలో భాగంగా ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో నిర్వహిస్తున్న వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రైతు భరోసా విడుదలకు తొలి రోజున ఏ విధంగా రైతు వేదికల ద్వారా లక్షలాది రైతుల సమక్షంలో రైతుల ఖాతాల్లోకి రైతు భరోసా నగదు జమను ప్రారంభించినట్లే చివరి రోజు చెల్లింపు కార్యక్రమాన్ని కూడా గొప్ప పండుగగా నిర్వహించినట్లు వారు తెలిపారు. అనంతరం ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే మందుల సామేల్ చిత్రపటాలకు పాలాభిషేకాలు నిర్వహించారు. నాగరాజు మాజీ ఎంపీపీ బూరెడ్డి సంజీవరెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అశోక్ యాదవ్, దిర్శనపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు పాండవుల లింగన్న, సీనియర్ కాంగ్రెస్ నాయకులు లింగాల రామచంద్రయ్య, మరాఠి రామస్వామి, రాచకొండ అయోధ్య, అనంతుల లింగయ్య, మండల ప్రధాన కార్యదర్శి బంటు బద్రి, బంటు క్రాంతి, నకిరేకంటి మధు, గుర్రం మల్లారెడ్డి, భదావత్ భద్రగిరి, యువజన కాంగ్రెస్ నాయకులు కొరివి గంగయ్య యాదవ్, బొల్క సైదులు యాదవ్, కోల శివ, ఉప్పుల మురళి యాదవ్, గంట నరేష్, పిల్లలమర్రి అశోక్, గంటా రమేష్, బిక్షం, యాదయ్య, లక్ష ్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ వార్త

## రైతు కళ్లలో ఆనందం


మిర్యాలగూడ. 24 ప్రభాతవార్త



రైతులందరికీ రైతు భరోసా నిధులను శరవేగంగా విడుదల చేయడం ద్వారా రైతు కళ్ళలో ఆనందం వెల్లి విరుస్తుందని కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సి రెడ్డి అన్నారు. మంగళవారం మిర్యాలగూడ రైతు వేదిక వద్ద నిర్వహించిన రైతు సంబురాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం, రైతులందరికీ రైతుబంధు నిధులు విడుదల చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది అన్నారు. ఏకకాలంలో 2 లక్షల రూపాయలు రుణమాఫీ చేసిన పార్టీ కూడా కాంగ్రెస్ పార్టీ అన్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాకునూరి బసవయ్య గౌడ్, జంగిలి లింగయ్య యాదవ్ , జెట్టి వెంకటయ్య , ఎల్లయ్య ,బిక్షపతి ,కృష్ణ ,కారంపూడి రవి , ఏఈవోలు రమేష్ నాయక్. రైతులు తదితరులు పాల్గొన్నారు

## తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల తొలగింపు 25వ వార్డు ఇంచార్జ్ జానకిరామ్ రెడ్డి

మిర్యాలగూడ. జూన్ 24 ప్రభాతవార్త



మిర్యాలగూడ పట్టణం లోని 25 వ వార్డు సంతోష్ నగర్ లో విద్యుత్ మెయిన్ లైన్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను మంగళవారం వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ గోదాల జానకి రామ్ రెడ్డి ఆధ్వర్యంలో తొలగించారు. విద్యుత్ సమస్యలు తలెత్తకుండా మున్సిపల్ ల్యాడర్ సహకారంతో భారీ వృక్షల కొమ్మలను తొలగించడం పట్ల కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జానకి రాం రెడ్డి మాట్లాడుతూ కాలనీ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న స్థానిక సంస్థ లను తన దృష్టికి తెచ్చినట్లయితే సత్వర పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో శ్రీనివాస్ రాథోడ్ కృపాకర్ రెడ్డి. రమేష్ తదితరులు పాల్గొన్నారు..

## రైతు భరోసా పూర్తి చేసినందుకు సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

తిరుమలగిరి జూన్ 24 ప్రభావత వార్త.

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రైతు భరోసా విజయవంతంగా పూర్తి చేసిన సందర్భంగా మంగళవారం నాడు తిరుమలగిరి మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్సోజు నరేష్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావతు జుమ్మిలాల్ నాయక్, యువజన నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ చెరుకు వేణు రావు, మండల నాయకులు గ్రామపట్టి నాయకులు యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేరేడుచర్లలో అంబరాన్నంటిన రైతు భరోసా విజయోత్సవ సంబరాలు

## భారీ ర్యాలీ నిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులు

నేరేడుచర్ల జూన్ 24 ప్రభాతవార్త

నేరేడుచర్ల పట్టణంలో మంగళవారం సాయంత్రం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు భరోసా సంబరాలు అంబరాన్నంటయి, ఈ సందర్భంగా పట్టణంలో అన్ని ప్రధాన వీధుల్లో కాంగ్రెస్ పార్టీ జెండాలు చేత భూని బాణసంచాతో బ్యాండ్ మేళంతో భారీ ర్యాలీ నిర్వహించి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొణతం చిన్న వెంకటరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం 9 రోజుల్లో 9 కోట్ల



రూపాయలను రైతు భరోసా నిధులు విడుదల చేసినట్లు పేర్కొన్నారు. పిసిసి పిలుపుమేరకు భారీ స్థాయిలో సంబరాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల సందీప్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, మాజీ జెడ్ పి టి సిరాపోలు నరసయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ మచ్చ శీను, మాజీ కౌన్సిలర్ రణపంగా నాగయ్య, మాజీ సర్పంచులుఆకారపు వెంకటేశ్వర్లు, జంగిలి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొణతం చిన్న సీతారాం రెడ్డి .కొణతం నర్సిరెడ్డి, పాండు నాయక్, శ్రీకాంత్, వీరబాబు, పున్నయ్య, శ్రీనివాస్ రెడ్డి, రాచకొండ అజయ్ ం, నక్కరవాదేవి, పెరుగునాగరాజు, సైదులు. ఆదిరెడ్డి. కృష్ణారావు. శ్రీనివాస్ రెడ్డి .వినోద్. రహీముద్దీన్. ప్రవీణ్. పిడికపాటి సైదిరెడ్డి . వీరమాచినేని వెంకట సైదులు. బుడిగ వెంకటేశ్వర్లు. వెంకటయ్య. సత్యనారాయణ రెడ్డి. మామిడి వెంకటి. ముక్కంటి పాండయ్య. అఖిల్ జలీల్ మోదల వీరబాబు. మధుకర్ రెడ్డి. నర్సిరెడ్డి. మాధవరెడ్డి. హరిబాబు. కాలం సైదులుతదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



చింతలపాలెం (ప్రభాత వార్త) జూన్ 24:

రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నరాల కొండారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్!!!నందిరెడ్డి ఇంద్రారెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద రైతు పండుగ పేరుతో!!!రాష్ట్రంలో నిరహిస్తున్న రైతు భరోసా సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేసి, కేక్ కట్ చేసి పంచి పెట్టి ఆనందాన్ని పంచుకున్నారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ వానకాలం సాగు కొరకు రైతులకు రైతు భరోసా పథకం కింద రాష్ట్ర చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా 9 రోజుల్లో 9 వేల కోట్ల నిధులు జమ చేసి రైతు పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం అని నిరూపించుకుందన్నారు. రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లోకి జమ కావడంతో రైతులు చాలా సంతోషంగా ఉన్నారని తెలిపారు. రాష్ట ఆర్థిక పరిస్థితి బాగోకపోయినా రైతు సంక్షేమం విషయంలో రాజీ పడకుండా రైతులకు సమయానుకూలంగా పెట్టుబడి సాయం అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అన్నింటిని ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ముందుకు పోతుందన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం అహర్నిశలు పని చేస్తుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు రంగాచారి, అంకయ్య, జానిమియా, వెంకటరెడి, సైదుసేన్, సంతోష్ రెడ్డి, కార్తీక్, నర్సింహారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నిర్మూలనపై కళాబృందం అవగాహన

నేరేడుచర్ల జూన్ 24 ప్రభాతవార్త



మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగంగా మంగళవారం నేరేడుచర్ల లో ని ప్రధాన కూడలివద్దప్రజలకు డ్రగ్స్ నివారణపై స్థానిక పోలీసు సిబ్బంది పోలీసు కళాబృందంచె ప్రజలకు అవగాహన కల్పించారు ,ఈ సందర్భంగా ఏఎస్ఐ రాములు మాట్లాడుతూ మన పిల్లలు మన యువత డ్రగ్స్ కు దూరంగా ఉండేలా చూడాలని ఎవరైనా ఇలాంటి వాటికి అలవాటు పడితే తక్షణం పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని కోరారు. మన గ్రామాలను డ్రగ్స్ రహిత గంజాయి రహిత గ్రామాలుగా మార్చుకోవాలని కోరారు. డ్రగ్స్ వినియోగించడం వల్ల యువశక్తి నిర్వీర్యం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో పోలీస్ సిబ్బంది కళాబృందం ఇన్ చార్జియల్లయ్య సభ్యులు గోపయ్య కృష్ణ ఈశ్వర చారి గురులింగం తదితరులుపాల్గొన్నారు

## మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యం



నేరేడుచర్ల జూన్ 24 ప్రభాతవార్త

నేరేడుచర్ల మున్సిపాలిటీలో 100 రోజుల ప్రణాళిక లో మౌలిక సదుపాయాల కల్పనే లక్ష ్యమని మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్ రెడ్డి అన్నారు, మంగళవారం 100 ప్రణాళిక లో భాగంగా స్థానిక 7వ వార్డులో నిర్వహించిన కార్యక్రమాల్లో పాల్గొని మాట్లాడుతూ సంపూర్ణ ఆరోగ్యం కోసం ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు, తడి చెత్త పొడి చెత్త వేరు చేయు విధానం, ఎరువు తయారీ విధానం డెంగ్యూ మలేరియాపై అవగాహన ర్యాలీ తీసి ప్రతి ఫ్రైడే ని డ్రైడే గా పాటించవల్సినదిగా వార్డు ప్రజలకు అవగాహన కల్పించారు, మురుగు కాల్వలు పూడికలు తీసి, దోమలు వృద్ధి చెందకుండా మలాథియాన్ స్ప్రేయింగ్ చేశారు, నిరుపేద మహిళలను గుర్తించి సమ భావన సంఘాలు వీధి వ్యాపారులకు సిఐజి ఏర్పాటు చేయుటకు మెప్మా ఆర్ పి లు సర్వే నిర్వహించారు. వాటర్ ట్యాంకుల ద్వారా సరఫరా చేసే నీటి ని క్లోరిన్ టెస్టులు చేశారు, చెత్త ఎరుకునే వాళ్ళని గుర్తించి ఆన్లైన్ చేశారు, ఈ కార్యక్రమంలో కార్యాలయ అధికారులు, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, మెప్మా ఆర్ పి లు, ప్రజా ప్రతినిధులు, సమ భావన సభ్యులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు

## 9 నజరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

హుజూర్ నగర్ టౌన్, జూన్ 24, ప్రభాతవార్త:

జూలై 9న జరిగే ఐక్య కార్మిక సంఘాల దేశవ్యాప్త సార్వత్రిక ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు పిలుపు నిచ్చారు. హుజూర్ నగర్ పట్టణంలోని ఏఐటీయూసీ కార్యాలయంలో ఏఐటియూసి అనుబంధ మండల కార్మిక సంఘాల ముఖ్య నాయకుల సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశం లో పాల్గొని ఆయన మాట్లాడు తూ దేశంలో బిజెపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక పాలన కొనసాగు తుందని అన్నారు. ఎన్నో పోరా టాలతో సాధించుకున్న కార్మిక చట్టాల రక్షణ కోరుతూ జులై 9న దేశవ్యాప్తంగా కోట్లాదిమంది కార్మికులు రోడ్లెక్కి నిరసన తెలపనున్నారని అన్నారు. నేడు దేశంలో కార్మికులకు పని భద్రత లేదని, ఎనిమిది గంటల పని విధానం ఎత్తివేసి 12 గంటల పని విధానం అమల్లోకి తేవడా నికి బిజెపి ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు. అలాగే కార్మికులకు యూనియన్ పెట్టుకునే హక్కును తీసివేస్తూ యాజమాన్యం ఇచ్చిందే తీసుకోవాలి తప్ప కనీస కూలీ వేతనం అడిగే హక్కు లేకుండా చేసే చట్టాలు రాబోతున్నాయని అన్నారు. ఐక్య కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జులై 9 జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో అధిక సంఖ్యలో కార్మికుల పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు జడ శ్రీనివాస్ మాట్లా డుతూ కార్మికులకు సమాన పని కి సమాన వేతనం ఇవ్వాలని, కనీస వేతనం 26 వేల రూపాయ లు ఇవ్వాలని కోరారు. అసంఘటిత రంగ కార్మికులు హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జెట్టి ప్రసాద్ ఏఐటీయూసీ నాయకులు జక్కుల శ్రీనివాస్, గొల్ల గోపు వీరేశం, ములకలపల్లి రాము జక్కుల రమణ తదితరు లు పాల్గొన్నారు




## గురుకుల పాఠశాల విద్యార్థులకు భోజనం ప్లేట్లు అందజేత



నేరేడుచర్ల జూన్ 24 ప్రభాతవార్త

నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని బిసి గురుకుల పాఠశాల విద్యార్థులకు మంగళవారంనియోజకవర్గ రజక సంఘం అధ్యక్షులు కొమర్రాజు లక్ష ్మయ్య తండ్రి కొమర్రాజు రత్నం వర్ధంతి సందర్భంగా భోజనం ప్లేట్లను విరాళంగా అందజేశారు, ఈ సందర్భంగాపాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులకు స్వచ్ఛందంగా సాయం చేసేందుకు ముందుకొచ్చిన కొమర్రాజు లక్ష ్మయ్య ను అభినందించారు, ఈకార్యక్రమంలో ఏటీపీ ఉమాదేవి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల ఫీజుల దోపిడిని నియంత్రించాలి

హుజూర్ నగర్ టౌన్, జూన్ 24, ప్రభాత వార్త :



ప్రభుత్వ విద్య హక్కు చట్టం నిబంధనలను పాటించ కుండా ఇష్టం వచ్చిన రీతిలో అక్రమ ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ పాఠ శాలల పై చర్య తీసుకోని నియంత్రిం చాలని డివైఎఫ్ఐ పట్టణ ప్రధాన కార్య దర్శి మీసాల వీరబాబు అన్నారు. మంగళవారం డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో మండల విద్యాధి కారి సైదా నాయక్ కు ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల ఫీజుల దోపిడీ నియంత్రించాలని కోరుతూ సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందించి ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ అధికారుల నిరక్ష ్యం వల్ల ఇష్టం వచ్చినట్లుగా ఫీజులు తీసు కుంటూ పుస్తకాలు, టైలు, బెల్టులు వంటివి అమ్ముకుంటూ లక్షల రూపాయలు ఆర్జిస్తున్నాయని విమర్శించారు. అనేక పాఠశాల లో సరైన విద్యార్హ త లేని టీచర్స్ చే విద్యాబోధన జరుగుతుందన్నారు. విద్యార్థులను పాఠశాలకు తెచ్చే బస్సులకు ఫిట్నెస్ లు లేవన్నారు. కనీసం వసతులైన లైబ్రరీ, క్రీడా మైదానం, టాయిలెట్స్ తోపాటు విద్యార్థులకు సంఖ్యకు సరిపడా తరగతి గదుల వంటి కనీస వసతులు లేవన్నారు. అన్ని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలో విద్య హక్కు చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు ఇందిరా ల నరేష్, ఉపాధ్యక్షుడు రామాల అనిల్, నాయకులు రాజేష్, గోపి, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఆల్పాహారం పంపిణీ



నేరేడుచర్ల జూన్ 24 ప్రభాతవార్త

నేరేడుచర్లలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు చావా వీరభద్ర రావు 92వ జన్మదినం సందర్భంగా ఆయన ఆర్థిక సహకారంతో మంగళవారం స్థానిక ప్రధాన కూడలి వద్ద సుమారుగా 300 మందికి పేదలకు అల్పాహారం పంపిణీ చేశారుఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ చల్లాప్రభాకర్ రెడ్డి. డిస్ట్రిక్ట్ చైర్పర్సన్ బట్టు మధు, జోన్ చైర్మన్ యడవల్లిసత్యనారాయణ రెడ్డి, అధ్యక్షుడు జిలకర రామస్వామి. కోశాధికారి షేక్ యూసుఫ్, సభ్యులు చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి, లక్ష్మారెడ్డి, చిలక రాజు శ్రీను, మూల గుండ్ల వెంకట్ రెడ్డి, చిత్రం విశ్వనాథ్, బసవ

## సీఎం ఫోటోకు రాజపేటలో పాలాభిషేకం చేసిన రైతులు



రాజాపేట, జూన్ 24 ప్రభాతవార్త

రాజపేట మండల కేంద్రంలో రైతు వేదిక వద్ద మంగళవారం రైతు భరోసా సంబరాలు చేసారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇతర మంత్రులు ప్రభుత్వ బీర్ల ఐలయ్య ఫోటోలకు రైతులు పాలతో అభిషేకం చేసి కృతజ్ఞతలు చెప్పారు. పాలాభిషేకం స్వీట్లు పంపినీ బాణాసంచా కాల్చి సంబరాలు చేసిన కాంగ్రెస్ శ్రేణులు రైతులు మాట్లాడి సంతోషం వ్యక్తం చేశారు.

## పూర్తిస్థాయిలో రైతు భరోసా నిధులు వేయాలి

రాజాపేట, జూన్ 24 ప్రభాతవార్త

పూర్తిస్థాయిలో రైతులందరికీ రైతు భరోసా డబ్బులు జమ చేయాలని సిపిఐ మండల కార్యదర్శి చిగుళ్ల లింగం కోరారు. సిపిఐ పార్టీ రాజపేట మండల కార్యదర్శిగా నాలుగవసారి ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా మంగళవారం రాజపేటలో విలేకరులతో మాట్లాడారు. 2 ఎకరాలు ఉన్న రైతులకూ కొంతమందికి రాలేదు అన్నారు. రాజపేట మండలంలో అన్ని గ్రామాల్లో కాలువల ద్వారా చెరువు నింపాలని రైతులను ఆదుకోవాలని అన్నారు. రుణమాఫీ గాని రైతులకు రుణమాఫీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆలేరు నియోజకవర్గానికి సాగునీరు కోసం గత 30 సంవత్సరాల నుండి ఎన్నో ఉద్యమాలు నిర్వహించామని అన్నారు. నిరుద్యోగులకు ఉపాధి లేక దూర ప్రాంతాలకు వలస వెళ్లిపోతున్నారని, మండలంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. సమావేశంలో మూల పోచయ్య పాల్గొన్నారు.

## రైతు భరోసా సంబరాలు



తుర్కపల్లి, జూన్ 24 ప్రభాతవార్త

త్తుర్కపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతు భరోసా సంబరాలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆలేరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా కార్యక్రమం ద్వారా గత తొమ్మిది రోజుల్లో 9000 కోట్లకు పైగా నిధులు రైతులకు నేరుగా జమ చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి మోతిలాల్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి ,మండల నాయకులు పడాల చంద్రం, ఎలగల వెంకటేశ్వర్లు, దొమ్మాట బాబు, శ్రీరామ్మూర్తి, భానోత్ వినోద్ నాయక్, సురేష్, వెంకటేష్, రమేష్, శ్రీను ,దేవేందర్, పాల్గొన్నారు

## రేవంత్ రెడ్డి, తుమ్మల, చిత్రపటాలకు పాలాభిషేకం

మోటకొండూర్ జూన్ 24 ప్రభాతవార్త

మాటూర్ గ్రామంలో మంగళవారం రైతు వేదిక క్లస్టర్లో ముఖ్యమంత్రి వర్యులు ఏనుముల రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వ రావు,ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ లో భాగంగా రాష్ట్ర మహిళ కో ఆపరేటివ్ డేవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు య్నెల్లల సంజీవరెడ్డిల రైతు భరోసా నిధుల విడుదల విజయోత్సవాల సందర్భంగా వారు పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం 9 రోజులలోనే రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ చేయడం జరిగిందని అన్నారు.రైతులందరు చాలా సంతోషగా వున్నారని ఇది రైతుల సంక్షేమం కోసం పని చేసే ప్రజా ప్రభుత్వం అని చెప్పారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి, డి ఆర్ డి ఎ నాగిరెడ్డి, తహసీల్దార్ నాగజ్యోతి, ఎ ఓ రమాదేవి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంగపురం మల్లేష్, మండల మహిళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు బోయిని జన్సీ మాటూర్ మాజీ సర్పంచ్ జెన్నె సిద్ధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు క్యాసాగాళ్ల చందు, ప్రభుత్వ అధికారులు,మండల నాయకులు,అనంతుల లక్ష్మారెడ్డి,సప్పిడి ఉపేందర్ రైతులు ,కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నోటు పుస్తకాల పంపిణీ



రాజాపేట జూన్ 24 ప్రభాతవార్త

రాజపేట మండలం రఘునాథపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మండల విద్యాధికారి చందా రమేష్ రఘునాథపురం స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మనోజ్ కుమార్ చేతుల మీదుగా విద్యార్థినీ విద్యార్థులకు నోట్ బుక్స్, వర్క్ బుక్స్; 1, 2 వ తరగతుల విద్యార్థులకు కాపీ రైటింగ్ నోట్ బుక్స్ ను అందించారు.ఈ సందర్భంగా మండల విద్యాధికారి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఈ సంవత్సరం విద్యార్థుల సంఖ్యను 137 నుండి దాదాపు 200 కు పెంచినందుకు ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. పాఠశాలకు అవసరమైన కనీస మౌలిక వసతులను కల్పించడానికి తన వంతు కృషి తప్పకుండా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోమ సత్తిరెడ్డి , అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్పర్సన్ కవిత, ఉపాధ్యాయులు వెంకటేశం,కరుణాకర్, ఉదయ్ కుమార్, శ్రీనివాస్ , సరిత , రామచందర్ అంగన్వాడి టీచర్లు రజిత , సుజాత తదితరులు పాల్గొన్నారు.

## బొందుగులలో బిజెపి రచ్చబండ



రాజాపేట, జూన్ 24 ప్రభాతవార్త

బొందుగుల గ్రామంలో రచ్చబండ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కౌన్సిల్ మెంబర్ పుట్టా వీరయ్య ,రాజాపేట్ మండల్ జనరల్ సెక్రెటరీ మెండు భగవాన్ రెడ్డి, లు మాట్లాడుతూ 11 సంవత్సరాల సుపరిపాలన నరేంద్ర మోడీ , పీఎం కిసాన్, వికాసిత్ భారత్ అమృత కాలం సేవ, పేదల సంక్షేమ పథకాలు అంటూ వివరించారు. గ్రామ ప్రజలు భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మండల ఉపాధ్యక్షులు చాపురం శ్రీశైలం , రాజ్యాం నగేష్, ముత్యం రాజు, అమరాజు శ్రీను, అమరాజు సిద్ధులు,బల్దా కనకయ్య, పొన్నమైన నాగరాజు,పొన్నమైన రాజు, అమరాజు నరసింహులు, గుండగోని అజయ్ పాల్గొన్నారు,

## ప్రభుత్వ బడిలో తమ పిల్లలను చేర్పించిన ఉపాధ్యాయురాలు

రాజాపేట, జూన్ 24 ప్రభాతవార్త



ప్రభుత్వ బడిలో తమ పిల్లలను మంగళవారం చేర్పించి ఓ ఉపాధ్యాయురాలు అందరికీ ఆదర్శంగా నిలిచినది. వివరాల్లోకి వెళితే రాజపేట మండలం సింగారం గ్రామంలో భౌతిక రసాయన శాస్త్ర ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న చిలువేరు సుప్రియ తమ పిల్లలను రఘునాథపురం ఎస్ ఎస్ ఎన్ ఎం జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో విశాల్, వివేక్ లను 9వ తరగతిలో చేర్పించారు. గతంలో తమ పిల్లలు భువనగిరిలోని ఓ ప్రైవేటు పాఠశాలలో చదివేవారని సమాజంలో మార్పు కొరకు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పినట్లు సుప్రియ రమేష్ దంపతులు తెలిపారు. ఉపాధ్యాయురాలి ఉదారత పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే మనోజ్ కుమార్, ఎంఈఓ చందా రమేష్ సుప్రియ రమేష్ దంపతులను అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉండే నాణ్యమైన విద్య, మౌలిక వసతులపై అందరూ అవగాహన పెంచుకోవాలని పలువురు సూచించారు.

## యాదగిరి గుట్ట వార్త



## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ



ఆలేరు జూన్ 24 ప్రభాతవార్త

క్తాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఎమ్మెల్యే ప్రభుత్య విప్ బీర్ల అయిలయ్య లకు రుణపడి ఉంటామని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎం ఏ ఏజాజ్ అన్నారు. మంగళవారం ఆలేరు మున్సిపల్ 8 వ వార్డు భరత్ నగర్ లో నూతనంగా మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓ బి సీ మెంబర్ ఎగ్గిడి శ్రీశైలం, మహిళా అధ్యక్షులు పాము అనిత, ఏలూరు భానుమతి,సిద్దులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా విజయోత్సవం



ఆలేరు జూన్ 24 ప్రభాతవార్త

ఆ్తలేరు మండల కేంద్రంలోని గుండ్లగూడెం, ఆలేరు రైతు వేదికలో తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ శాఖ వారి ఆధ్వర్యంలో రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతు భరోసా విజయోత్సవ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జెడ్పి సీఈవో శోభారాణి హాజరైనారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్య ఆంజనేయ ప్రసాదు, సిఐ కొండలరావు, ఏఈఓ శాలిని, గ్రామపంచాయతీ కార్యదర్శి స్నేహ, శ్రవణ్ కుమార్, సర్వర్ నాయక్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల వల్ల నష్టాలను వివరించిన ఐసిడిఎస్ సూపర్వైజర్



రాజాపేట జూన్ 24 ప్రభాతవార్త

రాజాపేట సెక్టార్ పరిధిలో పాముకుంట గ్రామంలో 1,2 అంగన్వాడి కేంద్రాలు కలిసి మంగళవారం ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఐసిడిఎస్ సూపర్వైజర్ రమణ ఆధ్వర్యంలో పిల్లలకు మాదక ద్రవ్యాల గురించి వివరించారు. గ్రామంలో ఎవరైనా మాదక ద్రవ్యాల బారిన పడి నట్లయితేవాటి నుండి కాపాడడానికి టోల్ ఫ్రీ నెంబర్ 14446 నెంబర్ కి ఫోన్ చేసి చెప్పాలని పిల్లలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి రమేష్ హాజరై పిల్లలకు మాదక ద్రవ్యాల పైన అవగాహన కల్పించి సమాజంలో మాదకద్రవ్యాలకు ఎంతో ప్రమాదకరమని వీటి నుండి అందరిని కాపాడాలని పిల్లలకి వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు స్కూలు ఉపాధ్యాయ బృంద0 పిల్లలు తల్లులు స్కూలు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కరుడుగట్టిన కాంగ్రెస్ వాది రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి



*తుంగతుర్తి . జూన్ 24. ప్రభాతవా*

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే కరుడుగట్టిన కాంగ్రెస్ వాది రాం రెడ్డి దామోదర్ రెడ్డి అని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ అన్నారు. మంగళవారం తుంగతుర్తిలో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి నివాసంలో కలిసి మాట్లాడారు. నియోజకవర్గం నుంచి రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా పోటీ చేసి స్వల్ప మెజార్టీతో ఓడిపోయిన తనకు మాజీ మంత్రి దామోదర్ రెడ్డి తనకు తండ్రిలా అండగా నిలిచారని, పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలకు అండగా ఉంటానని, తనకు రాజకీయ ఓనమాలు నేర్పిన ప్రాంతం తుంగతుర్తి అని, ఈ ప్రాంతాన్ని ఎప్పటికీ మర్చిపోనని, కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కల్పించేందుకు కృషి చేస్తానని, ఈ ప్రాంత అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానని అన్నారు. ప్రతి ఒక్కరికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సహాయ, సహకారాలు అందిస్తానన్నారు. మాజీ మంత్రి దామోదర్ రెడ్డి మాట్లాడుతూ.... అద్దంకి దయాకర్ తన కొడుకు లాంటివాడని, కాంగ్రెస్ పార్టీకి అద్దంకి దయాకర్ సేవలు ఎంతో అవసరమని మునుముందు మంత్రి పదవితో పాటు ఉన్నతమైన పదవులు అధిరోహించాలని ఆకాంక్షి ంచారు. త్వరలో ఎమ్మెల్సీ పదవి వచ్చిన దయాకర్‌కు పెద్ద ఎత్తున సన్మాన కార్యక్రమం చేస్తామన్నారు. అనంతరం దామోదర్ రెడ్డిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. వారి వెంట ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, నాయకులు గుడిపాటి నర్సయ్య, దొంగరి గోవర్ధన్, కొండ రాజు, పెండెం రామ్మూర్తి, రామడుగు నవీన్ చారి, అనిల్ క్యాస్ట్రో, టైగర్ వెంకన్న, ప్రభు తదితరులు ఉన్నారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



*తిరుమలగిరి జూన్ 24 ప్రభాతవార్త*

తిరుమలగిరి మండలంలో వివిధ గ్రామాల్లో ఇప్పటివరకు రైతు భరోసా కింద ఇప్పటి వరకు 10746 మంది రైతులకు 13,96,69,077 తిరుమలగిరి మండలంలో జమ కావడం జరిగినది పిఏసిహెచ్ చైర్మన్ పాలపు చంద్రశేఖర్ తెలిపారు తిరుమలగిరి మండలం జరిగినటువంటి రైతు నేస్తం ప్రోగ్రాం లో మంగళవారం నాడు ముఖ్యమంత్రి సందేశాన్ని రైతులందరూ మామిడాల రైతు వేదిక నుండి మరియు తొండా రైతు వేదిక నుండి ప్రత్యక్షంగా వీక్షి ంచడం జరిగినది ముఖ్యమంత్రి మాట్లాడుతూ తొమ్మిది రోజుల్లోనే తొమ్మిది వేల కోట్ల రూపాయలను రైతు బీమా పథకం కింద రైతులకు అకౌంట్లో జమ చేయడం జరిగినది అని వివరించడం అట్లానే సన్న వడ్లకు బోనస్ మరియు రైతు బీమా పథకమునకు రైతులకు బీమా సౌకర్యం కల్పించడం జరుగుతున్నదని వివరించారు ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ వి హరిప్రసాద్ ఈ రైతు నేస్తం ప్రోగ్రాంకు మండల వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు మరియు వ్యవసాయ విస్తరణ అధికారి అవినాష్ మరియు తిరుమలగిరి మండల్ డైరీ ఫాంట్ ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ జలాలపురం సీఈఓ మహేందర్ ఇతర రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



*నాగారం జూన్ 24 ప్రభాతవార్త*

నాగారం మండల పరిధిలోని నాగారం బంగ్లా క్రాస్ రోడ్ వద్ద రైతు భరోసా నిధుల విడుదలపై హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తోడుసు లింగయ్య ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే మందుల సామేల్ చిత్రపటాలకి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు మాట్లాడుతూ తొమ్మిది రోజుల్లో 9,000 కోట్లు రైతు భరోసా నిధులు విడుదల చేసి కాంగ్రెస్ ప్రభుత్వం చరిత్రను సృష్టించిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల అభివృద్ధి కి నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. పేదల ప్రజల సొంత ఇంటి కళ నెరవేర్చే అందుకే ఇందిరమ్మ ఇల్లు పథకాన్ని ప్రవేశపెట్టిందని అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గన్ని ఎమ్మెల్యే మందుల సామేల్ అభివృద్ధి పథంలో నడిపిస్తున్నాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కన్నెబోయిన వెంకట భిక్షం పసుపులేటి వెంకట్ రెడ్డి బయ్యం వెంకన్న పంది శ్రీనివాస్ బండ గొర్ల జనార్ధన్ నాగారం బంగ్లా గ్రామ శాఖ అధ్యక్షులు కొనిరెడ్డి మోహన్ రెడ్డి ఎల్లయ్య సైదులు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎస్కే వలి పాల్వాయి పరశురాములు భాను తదితరులు పాల్గొన్నారు.

## జిఎంపిఎస్ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

*తిరుమలగిరి జూన్ 24. ప్రభాతవార్త*

జూన్ 26 న జిల్లా కేంద్రంలో దురాజ్పల్లి గుట్ట పైన జరిగే జిఎంపిఎస్ జిల్లా మూడవ మహాసభలు మహాసభను గొర్రెల మేకల పెంపకం దారులందరూ హాజరై జయప్రదం చేయాలని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య పిలుపునిచ్చారు. మంగళవారం తిరుమలగిరి మండల కేంద్రంలో జిఎంపిఎస్ మూడవ మహాసభలను జయప్రదం చేయాలని కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య మాట్లాడుతూ, జిఎంపిఎస్ జిల్లా మహాసభలకు గొర్రెల పెంపకం దారులు, గొల్ల కురుమలు, యువకులు అత్యధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. గత ప్రభుత్వం యాదవులకు రెండో విడత గొర్రెల పంపిణీ చేస్తామని డీడీలు కట్టించుకుని రెండున్నర సంవత్సరాల కావస్తున్నా వారికి రెండో విడత గొర్రెల ఇవ్వకపోవడం సోచనయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిఎంపిఎస్ బీతు సాంబయ్య, బేతు సోమయ్య, గంగయ్య, వేల్పుల కొండయ్య, చిరుబోయిన మల్లయ్య, వీరస్వామి, పల్లె గంగయ్య ,వేల్పుల కిరణ్, వీర సోములు, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## దోమల వెంకన్న కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

*నాగారం జూన్ 24 ప్రభాత వార్త*

నాగారం మండల పరిధిలోని నాగారం బంగ్లా గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు దోమల బాలమల్లు సోదరుడు దోమల వెంకన్న ఇటీవలే రోడ్డు ప్రమాదానికి గురై మరణించడంతో మంగళవారం తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ శ్రీ గాదరి కిషోర్ కుమార్ మృతుని కుటుంబాన్ని సందర్శించి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించిన ప్రగాఢ సానుభూతి వ్యక్తపరిచారు. ఆయన వెంట బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కలెట్లపల్లి ఉప్పలయ్య, గుండగాని అంబయ్య ఈదుల కిరణ్ కుమార్ చంద్రమోళి వెంకన్న కన్నెబోయిన మల్లేష్ ఎల్లయ్యవేణుగోపాల్ మధుసూదన్ రెడ్డి సోమిరెడ్డి యాదగిరి నరేష్ ప్రశాంత్ ప్రేమయ్య తదితరులు ఉన్నారు.






## విద్యార్థులకు స్కూలు బ్యాగులు పంపిణీ

*మోతె జూన్ 24 ప్రభాతవార్త..*



మండలంలోని నరసింహపురం ప్రాథమిక పాఠశాలలో 65 మంది విద్యార్థులకు అదే గ్రామానికి చెందిన దాత కొండ లక్ష్మయ్య రూ.30 వేలు విలువ గల స్కూలు బ్యాగులను మంగళవారం ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి కే. గోపాల్ రావు హాజరై మాట్లాడారు. పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తూ పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగులు ఉచితంగా అందించడం అభి నందనీ య మన్నారు. ఈ సందర్భంగా కొండ లక్ష్మయ్య ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉర్లుగొండ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శోభన్ బాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ .వీరయ్య, ఉపాధ్యాయులు అంజయ్య, రవీందర్ ,సిఆర్పి లింగయ్య, అశోక్ రెడ్డి, ఏ ఏపీసీ చైర్మన్ భద్రమ్మ, అంగన్వాడి టీచర్ లావణ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## పశువైద్యాధికారులు అందుబాటులో ఉండాలి

*తుంగతుర్తి. జూన్ 24.ప్రభాతవార్త..*

డాక్టర్లు రైతులకు అందుబాటులో ఉండాలని జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పశు వైద్య శాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం పశువులకు వచ్చే సీజనల్ వ్యాధులు అవకాశం ఉంటుందని పశు వైద్యాధికారి, పశు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి రైతులకు సలహాలు సూచనలు ఇవ్వాలని సూచించారు. అనంతరం పశు వైద్యశాలలోని రికార్డులను పరిశీలించారు. ఆయనతోపాటు సహాయ సంచారకులు డాక్టర్ రవి ప్రసాద్ సిబ్బంది బుచ్చిబాబు ఉన్నారు.

## క్షయ వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలి

*తుంగతుర్తి . జూన్ 24 .ప్రభాతవార్త..*

మంగళవారం మండల పరిధిలోని బండ రామారం గ్రామంలో క్షయ వ్యాధి నిర్మూలనపై అవగాహన కల్పించి మాట్లాడుతూ క్షయ వ్యాధి లక్షణాలను వివరించారు. నిక్షయ్ శివిర్ 2.0 క్యాంపు ద్వారా గ్రామంలో 60 మందికి నుంచి స్ఫుటం నమూనాలను సేకరించి సిబిఎన్ ఏఏటి ల్యాబ్ కు పంపించామని తెలిపారు. అలాగే 60 మందికి క్షయ నిర్ధారణ పరీక్షలు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఈ ఓ లు తాడూరి వెంకన్న,రవికుమార్, డి ఆర్ టి బి కోఆర్డినేటర్ ప్రసాద్ , డిఇఓ మాధవరెడ్డి , కిరణ్ కుమార్ ,వైద్య సిబ్బంది గాజుల సోమన్న, యాదగిరి ,నరసింహ చారి ,ఏఎన్ఎంలు రజిత,నాగలక్ష్మి ్ర, ల్యాబ్ టెక్నీషియన్ వెంకట్ ,ఆశాలు రమా , యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## మధు సత్యనారాయణ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

*తిరుమలగిరి జూన్ 24 ప్రభాతవార్త.*

తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు, బంగారం వ్యాపారవేత్త తంగళ్ళపల్లి మధు సత్యనారాయణ చారి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. మధు సత్యనారాయణ చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు, అలాగే అంబేద్కర్ నగర్ లో ఆప్కారి సీఐ మద్దెల మల్లయ్య తండ్రి నర్సయ్య ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. బీఆర్ఎస్ నాయకురాలు బోడ ధనమ్మ ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఎస్. రఘునందన్ రెడ్డి, నరోత్తం రెడ్డి, షకీల్, బంగారం షాపులో యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఇరాన్‌పై అమెరికా దాడిని ఖండించాలి

## -వామపక్షాల అధ్వర్యంలో ట్రంప్ దిష్టిబొమ్మ దగ్ధం

*మిర్యాలగూడ, జూన్ 24 ప్రభాతవార్త*

ఇరాన్‌పై అమెరికా దాడిని ప్రజాస్వామ్యవాదులు ఖండించాలని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, సిపిఎం రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌లు కోరారు. మంగళవారం మిర్యాలగూడ మండలం యాద్గార్‌పల్లిలో వామపక్షాల అధ్వర్యంలో నిరసన వ్యక్తం చేసిన అనంతరంట్రంప్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇరాన్‌లో అణుబాంబులు ఉన్నాయనే సాకుతో అమెరికా ఇరాన్ నిక్షేపాల, సంపదపై దాడులు చేయడం సరైంది కాదన్నారు. అమెరికా ఇంటలిజెన్స్, నిఘా వర్గాలు స్పష్టంగా అణుబాంబులు లేవని చెప్పినప్పటికీ ట్రంప్ కావాలని,తమ అధిపత్యం కోసం ఇరాన్‌పై యుద్ధం చేస్తుందని విమర్శించారు. యుద్ధం వలన నిత్యావసర వస్తువులు, చమురు ధరలుపెరుగుతాయని, వాటి ప్రభావం సామాన్యులపై బారం పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐయు రాష్ట్ర కార్యదర్శివర్గ




సభ్యులు వస్కుల మట్టయ్య, సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు డబ్బీకార్ మల్లేష్, వీరేపల్లి వెంకటేశ్వర్లు, సిపిఐ జిల్లా సభ్యులుబంటు వెంకటేశ్వర్లు, డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, పాండు, రవినాయక్, శశిధర్‌రెడ్డి, వినోద్‌నాయక్, సీతారాములు, పోలేబోయినవరలక్ష్మి, పరుశురాములు, రొండి శ్రీనివాస్, గాదె పద్మ, ఎఐటియూసి జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సయీద్, మండల కార్యదర్శి అంజనపల్లి రామలింగయ్య, గువ్వల మట్టయ్య, శ్రీనివాస్‌రెడ్డి, యాదగిరి, రాములు, నర్మదా,నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ కమిషనర్ బదిలీ

*మిర్యాలగూడ. జూన్ 24 ప్రభాతవార్త*

మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ ఎండీ.యూసుఫ్ ను బదిలీ చేస్తూ రాష్ట్ర మున్సిపల్ పరిపాలన పట్టణాభివృద్ధి శాఖ కమిషనర్ అండ్ డైరెక్టర్ టికె. శ్రీదేవి ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 126 మంది కమిషనర్ల బదిలీల్లో భాగంగా ఈ బదిలీ జరిగింది. ఆయన స్థానంలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో జాయింట్ కమిషనర్ గా పని చేస్తున్న జీ. శ్రీనివాస్ ను మిర్యాలగూడకు బదిలీ చేశారు. యూసుఫ్ గత ఫిబ్రవరి 2024వరకు జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ గా పని చేసి మిర్యాలగూడకు వచ్చారు. ప్రస్తుతం బదిలీపై వెళ్లిన యూసుఫ్ కు ఎక్కడ పోస్టింగ్ ఇవ్వలేదు. డైరెక్టర్ కు రిపోర్టు చేయనున్నట్లు తెలిసింది. బదిలీ అయిన విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్



ఎండీ. ఇలియాస్, బిజెపి నాయకులు చిలుకూరు శ్యాం, కాంగ్రెస్ మాజీ కౌన్సిలర్ రమేష్ నాయక్, ఎస్.ప్రవీణ్ లు ఆయనను శాలువాతో సన్మానించారు.

# బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యవర్గ సమావేశాలను జయప్రదం చేయండి

*సూర్యాపేట టౌన్, జూన్ 24, ప్రభాతవార్త:*

సంఘం ప్రధాన కార్యదర్శి ధనుంజయ నాయుడు విజ్ఞప్తి ఈనెల 25వ తేదీ ఉదయం 10 గంటలకు హైదరాబాదులోని హిమాయత్నగర్ లో గల మగ్దూం భవన్ పరిధిలోని రాజ బహదూర్ గౌర్ హాల్లో జరగనున్న బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యవర్గం మరియు ఆహ్వానితుల సమావేశం ను జయప్రదం చేయాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు తెలియజేశారు. మంగళ వారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో బీసీ హక్కుల సాధన సమితి జిల్లా కార్యాలయంలో జరిగిన ఆ సంఘం జిల్లా ఆఫీసు బేరర్స్ సమావేశానికి హాజరైన ఆయన మాట్లాడుతూ.... రాష్ట్ర వ్యాప్తంగా సంఘము సభ్యత్వం చేర్పించి సంఘాన్ని బలోపేతం చేసి అన్ని జిల్లాల మహాసభలతో పాటు రాష్ట్ర మహాసభ ల ఏర్పాటు కొరకు ఈ సమావేశం జరగదున్నదని త్వరలో తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధించేందుకు ప్రభుత్వపై ఒత్తిడి తెచ్చే విధంగా అన్ని జిల్లాల్లో ఉద్యమాలు నిర్వహించనున్నామని, కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన హామీల అమలుకై అనుసరించిన వ్యూహాలపై సమావేశంలో చర్చించునున్నామని, కామారెడ్డి డిక్లరేషన్ లో ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉన్నామని కాంగ్రెస్ పార్టీ ప్రకటించడాన్ని ఆహ్వానిస్తున్నామని కేంద్ర ప్రభుత్వం కూడా ఇందుకు కట్టుబడి తెలంగాణ అసెంబ్లీలో బీసీల కొరకు చేసిన తీర్మా నాలను షెడ్యూలు తొమ్మిదిలో



చేర్చాలని, తెలంగాణకు సంబంధించిన స్థానిక ఎన్నికల్లో కేంద్ర ప్రభుత్వం తన వైఖరిని స్పష్టం చేయాలని అఖిలపక్ష నాయకులను బీసీ సంఘాల నేతలను ప్రధానమంత్రి వద్దకు తీసుకెళ్లేందుకు రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులు మరియు బీజేపీ ఎంపీలు చొరవ చేయాలని ఆయన కోరారు సమావేశ ప్రాధాన్యతను గుర్తించి సకాలనికి సభ్యులందరూ హాజరు కావాలని ఆయన విజయం చేశారు సమావేశంకు బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు తాటిపాముల వెంకట్రాములు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు సమావేశానికి జిల్లా అధ్యక్షుడు దంతాల రాంబాబు అధ్యక్షత వహించగా జిల్లా గౌరవ అధ్యక్షుడు చిలకరాజు శ్రీను బీసీ హక్కు సాధన సమితి జిల్లా నాయకులు బూర వెంకటేశ్వర్లు తొట్ల ప్రభాకర్ నిమ్మల ప్రభాకర్ పాల్గొన్నారు

# చౌటుప్పల్ వార్త



## దాతల చేయూత అభినందనీయం

*మిర్యాలగూడ, జూన్ 24 ప్రభాతవార్త*



ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించే పేద విద్యార్థులకు కస్తూరి ఫౌండేషన్ గత పదేళ్లుగా చేయూతనందించడంఅభినందనీయమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుడిపాటి కోటయ్యయాదవ్ తెలిపారు. మంగళవారంమిర్యాలగూడ మండలం జప్తివీరప్పగూడెంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు కస్తూరి ఫౌండేషన్ చైర్మన్‌కస్తూరి చరణ్ సహకారంతో ప్లేట్లు, వాటర్‌బాటిళ్లు, నోట్ పుస్తకాలు, పాఠశాలకు జాతీయ నాయకుల చిత్రపటాలను బహుకరించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ విద్యార్థులు దాతల సహకారంతో ఉన్నతస్థాయికి ఎదిగిపాఠశాలకు మంచి పేరు తీసుకరావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వై.దామోదర్‌రెడ్డి, పి.జగదీశ్వర్‌రెడ్డి, వి.మాధవి, టి.శ్రీనివాస్‌రెడ్డి, డి.జలరాం, ఎన్.చంద్రకళ, సీతారాములు, రవికుమార్, రేణుక తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం అందిస్తున్న పుస్తకాలు సద్వినియోగం చేసుకోవాలి

*మిర్యాలగూడ. జూన్ 24 ప్రభాతవార్త*

ప్రభుత్వ పాఠశాలలు వసతి గృహాల విద్యార్థులకు ప్రభుత్వం తరఫున అందిస్తున్న ఉచిత నోటు పుస్తకాలు పాఠ్య పుస్తకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మిర్యాలగూడ ఏ ఎస్ డబ్ల్యూ ఓ వెంకట



కృష్ణ అన్నారు. మంగళవారం ఎస్సీ బాలికల వసతి గృహం విద్యార్థినిలకు స్థానిక హాస్టల్ వార్డెన్ కీత సావిత్రి తో కలిసి నోట్ బుక్స్ పుస్తకాలు పంపిణీ చేశారు. పేద విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం అన్ని సంక్షేమ హాస్టల్లలో పోషక విలువలతో కూడిన మెరుగైన భోజనం వసతి సౌకర్యం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.


# తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్లు రైతు భరోసా

*తుంగతుర్తి . జూన్ 24. ప్రభాత వార్తాష్ట*

ప్రభుత్వం రైతులకు వానకాలం పెట్టుబడి సాయం కింద 9 రోజుల్లో 9,000 కోట్లు వేసిందని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు .మంగళవారం మండల పరిధిలోని కొత్తగూడెం రైతు వేదికలోజరిగిన రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా రైతు సంబరాలు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పాలన ప్రజా పాలనని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముందుగా చెప్పినట్టుగానే ఈనెల 16 నుండి 24 వరకు తొమ్మిది రోజులలో 9000 కోట్లు రైతుల ఖాతాలలో జమ చేసిందని అన్నారు. మండలంలో 60 900 మంది రైతులకు 82 కోట్ల 41 లక్షల 800 రూపాయలు జమ అయ్యా యని అన్నారు. నాడు ఇందిరమ్మ పాలనలో ఇందిరమ్మ ఇండ్లు వచ్చాయని తర్వాత వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాలనలో తర్వాత రేవంత్ రెడ్డి పాలనలో ఇందిరమ్మ ఇండ్లు వచ్చాయని అన్నారు . ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల బాగోగుల కోసం అనేక పథకాలను తీసుకొస్తున్నారని అన్నారు.తెలంగాణ రాష్ట్రాన్ని సోనియా గాంధీ ఇస్తే పది సంవత్సరాలు కేసీఆర్ కుటుంబం తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకుందని అన్నారు. కొత్తగూడెం వీరుల కన్నా గడ్డ అని చరిత్రలోనే కొత్తగూడం పేరు చిరస్థాయిగా ఉంటుందని అన్నారు . తెలంగాణ రాష్ట్రం కోసం మలి ఉద్యమాన్ని ప్రారంభించింది మారోజు వీరన్న అని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో భీమిరెడ్డి నరసింహారెడ్డి, మల్లు స్వరాజ్యం పోరాటం మరువలేని దని అన్నారు .తుంగతుర్తి ప్రాంతానికి ఎస్ఆర్ఎస్పీ కాలువలను తీసుకురావడానికి 1996లో భీమిరెడ్డి నరసింహారెడ్డి పార్లమెంటులో కొట్లాడారని అన్నారు . తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎనలేని పోరాటం చేశానని ప్రతి గడప గడపకుప్రతి ఊరు తిరిగానని దీంతో ఈ ప్రాంత ప్రజలు తనను అత్యధిక మెజార్టీతో గెలిపించారని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ దయానంద్.ఏ డి ఏ రమేష్ బాబు ,ఏవో బాలకృష్ణ,డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు , మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న,కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరిగోవర్ధన్, ఝాన్సీ రెడ్డి ,పులి సత్తెమ్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలుపాల్గొన్నారు.



# తిరుమల గ్రాండ్ హోటల్ కి రూ 5000 ల్రు పెనాల్టీ





సూర్యాపేట టౌన్, జూన్ 24, ప్రభాతవార్త:
పురపాలక సంఘము సూర్యాపేట : పట్టణంలోని ఎం జి రోడ్డులో గల తిరుమల గ్రాండ్ హోటల్ లో మంగళవారం మధ్యాహ్నం హోటల్ కి వెళ్లి బిర్యానీ ఆర్డర్ ఇచ్చిన కస్టమర్లకు ఈగలు, వెంట్రుకలు ఉన్న బిర్యానీ పెట్టారు అని, సోషల్ మీడియాలో వొచ్చిన వార్త కు గాను మున్సిపల్ కమీషనర్ బి.శ్రీనివాస్ ఆదేశంల మేరకు మున్సిపల్ సానిటరి సిబ్బంది మంగళ వారం రోజున తిరుమల గ్రాండ్ హోటల్ ని ఆకస్మికంగా తనిఖీ చేసి ఆహార పదార్థములను పరిశీలన జరిపి షాప్ యాజమాన్యానికి రూ 5000/ లు పెనాల్టీ వేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్ ,యాదగిరి ,ఎన్విరాన్ మెంట్ ఇంజనీర్ శివ ప్రసాద్ ,జవాన్లు పోతుగంటి వేణు,బి.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి

హుజూర్‌నగర్ రూరల్,జూన్24,ప్రభాతవార్త:



ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని బూరుగడ్డ దేవాలయ చైర్మన్ యరగాని గురువయ్య, ఆలయ కార్యనిర్వాహణ అధికారి ఎంపీ లక్ష్మణరావు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలోని శ్రీ ఆది వరహా లక్ష్మీనృసింహ వేణుగోపాల స్వామి దేవాలయంలో కమిషనర్ దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆదేశాల మేరకు వనమహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో పలు రకాల మొక్కలను నాటారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత చేపట్టాలని కోరారు. విరివిగా మొక్కలు నాటడం వల్ల పర్యావరణ సమతుల్యతను కాపాడవచ్చని,మొక్కలను పెంచడం ద్వారా వర్షాలు సమృద్ధిగా కురిసి ,పంటలు బాగా పండుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు గంధం అంజయ్య, తిపిరిశెట్టి హరీష్ కుమార్, కోలా కృష్ణ ప్రసాద్,వేముల నరసింహారావు, పెనుబెల్లి హనుమంతరావు, మేరీగా కవిత, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారాచార్యులు, కొత్త ప్రవీణ్‌కుమార్ గుప్తా,సురభి సైదులు, మాడుగుల లింగయ్య, నాగ సైదులు,ఆలయ సిబ్బంది, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## రైతు వేదిక వీడియో కాన్ఫరెన్స్ ప్రత్యక్ష ప్రసారం

.. ప్రభాతవార్త కేతేపల్లి జూన్ 24

ఇప్పలగూడెం మరియు కేతేపల్లి రైతు వేదికల నందు గల వీడియో కాన్ఫరెన్స్ ప్రత్యక్ష ప్రసారం ద్వారా మన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి వానాకాలం 2025 రైతుభరోసా సంబంధించి 9 రోజులలో దాదాపు 9000 కోట్ల రూపాయలు పెట్టుబడి సాయంగా రైతుల ఖాతాలలో వేసిన సందర్భంగా ముఖ్యమంత్రి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుత వానాకాలనికి సంబంధించి పెట్టుబడి సాయంగా అందించిన రైతుభరోసా నిధులు వ్యవసాయ పనులకు రైతులు వాడుకోవాలని తెలియచేసారు. వరితో పాటుగా ఇతర వాణిజ్య పంటలను పండించి అధిక లాభాలు పొందాలని తెలిపారు.కేతేపల్లి మండల పరిధిలో ఇప్పటివరకు రైతుభరోసా పథకంలో భాగంగా 13207 రైతులకు రూ.16.24 కోట్ల రూపాయలు వారి ఖాతాలలో జమ చేయటం జరిగింది.ఈకార్యక్రమంలో గౌరవ నకిరేకల్ మార్కెట్ కమిటి చైర్మన్ శ్రీమతి గుత్తా మంజుల మాధవ రెడ్డి, ఇంచార్జి తహసీల్దార్ సత్తార్ సాబ్,ఎంపీడీ ఓ శ్రీనివాస రావు, వివిధ గ్రామాల ఇతర ప్రజా ప్రతినిధులు,రైతుసోదరులు, తివీ పురుషోత్తం గారు, ఏ ఈ ఓ ఎస్ బాలరాజు,ఉమేష్,నాగరాజు రైతు వేదిక కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలకు యువత, విద్యార్థులు దూరంగా ఉండాలి

హుజూర్ నగర్ టౌన్, జూన్ 24, ప్రభాతవార్త :



మత్తు పదార్థాలకు యువత విద్యార్థులు దూరంగా ఉండాలని హుజూర్ నగర్ సిఐ జి.చరమందరాజు అన్నారు. మంగళవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డ్రగ్స్ రహిత తెలంగాణ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నేడు యువత గంజాయి, మద్యం, ఇతర మత్తు పదార్థాలకు బానిసలుగా మారుతు తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు అన్నారు. విద్యార్థులు యువకులు గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల జోలికి వెళ్లకుండా ఉన్నత లక్ష్యాలు ఏర్పరచుకొని రాణించి ఉన్నత స్థానాలకి ఎదగాలన్నారు. మత్తు పదార్థాల సంబంధించిన సమాచారం తెలిస్తే పోలీసులకు తెలియజేయాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మత్తుమందు, డ్రగ్స్ అవగాహన లో భాగంగా డ్రగ్స్ వ్యతిరేక నినాదాలు, డ్రగ్స్ రహిత సమాజం వంటి విషయాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ గుంటుపల్లి శ్రీనివాస్ తో కలిసి విద్యార్థులకు బహుమతులుగా నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎ ఎస్ఐ బలరాం రెడ్డి, అధ్యాపకులు బ్రహ్మాచారి, శ్రీనివాసరెడ్డి, నరసింహా రావు, రమణారెడ్డి, ఉపేంద్ర, శోభా రాణి విద్యార్థులు పాల్గొన్నారు

## ఆర్థిక సహాయం అందచేత

చిట్యాల, జూన్ 24, ప్రభాతవార్త

మున్సిపాలిటీ 12వ వార్డుకి చెందిన మారగొని కోటమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. 12వ వార్డు మాజీ కౌన్సిలర్ రేముడాల లింగస్వామి మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులు పరామర్శించి ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. మాజీ ఎంపీటీసీ ఎద్దులపురి కృష్ణ, ఇబ్రహీం, సాగర్ల గోవర్దన్, మారగోని రమేష్, జిట్టా చంద్రకాంత్, చొల్లేటి శ్రీకాంత్, పంతంగి వెంకన్న, జిట్ట సాయిలు తదితరులు ఉన్నారు.



## ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

మద్దిరాల/ జూన్ 24: ప్రభాత వార్త :



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న రైతు భరోసా పథకం ద్వారా 9వేల కోట్లు తొమ్మిది రోజుల్లో రైతు ఖాతాలో డబ్బులు జమ చేయడంతో మద్దిరాల మండల కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముక్కాల అవిల మల్లు మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల శ్రేయస్సు కోరే ప్రభుత్వమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు బాంధవుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ మండల అధ్యక్షులు వాసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొమ్ము వెంకన్న అమృత మల్లు బొబ్బిలి వెంకన్న కొమ్ము అంజయ్య శ్యామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## రైతు భరోసాతో రైతు కళ్లలో ఆనందం

24 జూన్ ,వేములపల్లి ప్రభాతవార్త



రైతుల దరికి రైతు భరోసా నిధులను శరవేగంగా విడుదల చేయడం ద్వారా రైతు కళ్లలో ఆనందం వెల్లి విరుస్తుందని కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మాలి కాంతరెడ్డి మంగళవారం మిర్యాలగూడ రైతు వేదిక వద్ద నిర్వహించిన రైతు సంబరాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం, రైతులందరికీ రైతుబంధు నిధులు విడుదల చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది అన్నారు. ఏకకాలంలో 2 లక్షల రూపాయలు రుణమాఫీ చేసిన పార్టీ కూడ కాంగ్రెస్ పార్టీ అన్నారు.

## నూతన కార్యవర్గం ఎంపిక

చిట్యాల, జూన్ 24,ప్రభాతవార్త

పట్టణ ఇస్త్రీ, డ్రై క్లీనింగ్ షాపుల యూనియన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన కమిటీ ఏర్పాటు చేసినట్లు ఆ సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఐతరాజు యాదయ్య తెలిపారు. యూనియన్ నూతన అధ్యక్ష, కార్యదర్శి లుగా అక్కెనపల్లి నాగయ్య, ఐతరాజు యాదయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం గౌరవ సలహాదారునిగా పైళ్ల ఆశయ్య, గౌరవ అధ్యక్షునిగా చెర్కు పెద్దులు, ఉపాధ్యక్షులుగా పాలమాకుల అర్జున్, నలపరాజు శేఖర్, సహాయ కార్యదర్శిగా అమరోజు రాములు, బండగోని వెంకన్న, కోశాధికారిగా ఐతరాజు సైదులు, కార్యవర్గ సభ్యులుగా నామనంది అంజయ్య, దామనూరు వెంకన్న, ఐతరాజు సత్తయ్య, వెలిమినేటి అంజయ్య, గుండెగోని సత్తయ్య లు ఎంపికైనట్లు తెలిపారు.

## ఇందిరమ్మ ఇల్లు మంజూరు పట్టా అందజేత

... నార్కట్పల్లి ప్రభాతవార్త జూన్ 24

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలలో భాగంగా సొంతింటి కల నిజం చేస్తూ నిరుపేదలైన అందరికీ సంక్షేమ పథకాలు అందాలనే ఉద్దేశంతో నకరేకల్ నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత శాసనసభ్యులు, వేముల వీరేశం, చొరవతో నార్కట్పల్లి పట్టణానికి చెందిన నిరుపేద ఆర్యవైశ్య మహిళ వలంపట్ల లక్ష్మమ్మకు మంజూరైన ఇందిరమ్మ ఇల్లు పట్టా (5 లక్షల రూపాయలతో) నిర్మించనున్న పత్రాన్ని అందజేయడం జరిగింది, ఈ సందర్భంగా ఇల్లు మంజూరైన లబ్ధిదారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలోనే నిరుపేదలందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని మరియు నాకు ఇల్లు మంజూరు చేసిన నకిరేకల్ శాసనసభ్యులు శ్రీ వేముల వీరేశం,ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో నార్కట్పల్లి పట్టణానికి చెందిన కాంగ్రెస్ నాయకులు దోసపాటి కోటయ్య, చల్లా వాసుదేవ్, ఇడుకుల్ల బిక్షమయ్య, కర్నాటి శీను తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



*మిర్యాలగూడ. జూన్ 24 ప్రభాతవార్త:*

ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బి ఎల్ ఆర్ ) అన్నారు. రైతు భరోసా పేరుతో రైతులకు అందించే పెట్టుబడి సాయాన్ని ఎకరానికి ఏడాదికి 12,000 చొప్పున అందించే లక్ష ్యంతో ప్రస్తుత వానకాలం సీజన్ కు భూముల పై ఎలాంటి నిర్దిష్ట గరిష్ట పరిమితి లేకుండా తొమ్మిది రోజుల్లోనే 9,000 కోట్ల రూపాయలను నేరుగా వారి ఖాతాలో జమ చేసినందుకు మంగళవారం హైదరాబాదులో నిర్వహించే రైతు భరోసా సంబరాలకు మిర్యాలగూడ నుండి భారీ ఎత్తున బయలుదేరుతున్న రైతుల బస్సును ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే ఏకకాలంలో 2 లక్షల రూపాయల రుణమాఫీ చేసిందని, అదేవిధంగా రైతులకు నాణ్యమైన, మెరుగైన ఉచిత విద్యుత్ అందించడంతోపాటు భూభారతి చట్టం (ఆర్ ఓ ఆర్ 2025) చట్టం అమలులో భాగంగా భూ సమస్యల శాశ్వత పరిష్కారం కొరకు రెవిన్యూ సదస్సు నిర్వహించిం దన్నారు. రైతు భరోసా సంబరాల విజయవంతానికి అందరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఏ డి ఏ ధీరావత్ సైదా నాయక్. ఏటీఎం కృష్ణ నాయక్. ఏఈఓ షఫీ.జూనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్. నాయకులు కందుల నరసింహారెడ్డి. సిద్దు నాయక్. భాస్కర్ నాయక్. కాంగ్రెస్ నాయకులు బి ఎల్ ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వం ప్రతి ఒక్కరి గురించి ఆలోచిస్తుంది

### అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తాం.



*తుంగతుర్తి, జూన్ 21.ప్రభాతవార్త:*

రాష్ట్రంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం ప్రతి ఒక్కరి క్షేమం గురించి ఆలోచిస్తుందని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్ర నాయక్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీమంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డిని మండల కేంద్రంలోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పరామర్శించి అనంతరం ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డితో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేస్తామని అన్నారు. ప్రజా పాలనలో మహిళల లకు మహాలక్ష్మి ్మ పథకం ఉచిత బస్సు మహిళలకు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్. రైతుల కు రైతు రుణమాఫీ. రైతు బీమా నిరుద్యోగులకు 60 వేల ఉద్యోగాలు పేదలకు ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు రేషన్ ప్రతి తెల్ల రేషన్ కాటుదారునికి సన్న బియ్యంసబండ వర్గాలకు మేలు జరుగుతుందని అన్నారు.ఈ స్థాయిలో ఏ ప్రభుత్వం దేశంలో ప్రజలకు మేలు చేయలేదన్నారు. పది సంవత్సరాలు పరిపాలించిన నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని ఎద్దేవ చేశారు. నేడు రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందిస్తుందని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత మరోసారి ఇందిరమ్మ పథకం ప్రారంభించి ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీది అన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి విజయం తథ్యమని అన్నారు.ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొండ రాజు, పెద్ద బోయిన అజయ్, గౌతమ్ రెడ్డి, మాచర్ల అనిల్,మహిళ కమిటీ అధ్యక్షురాలు పులి సత్తమ్మ, మారగాని వెంకటయ్య, నారాయణదాసు వెంకన్న, హేమ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


# వ్యవసాయాన్ని పండగ చేసి రైతును రాజును చేయడమే లక్ష్యం

### రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి



*నకిరేకల్. ప్రభాతవార్త .జూన్ 24*

చందుపట్ల రైతు వేదికలలో జిల్లా కలెక్టర్ హాజరయ్యారు .చెప్పిన మాట ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా కింద 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలను 70 లక్షల మంది రైతుల ఖాతాలలో జమ చేసిన సందర్భంగా మంగళవారం హైదరాబాదులోని సెక్రటేరియట్ వద్ద నిర్వహించిన రైతు విజయోత్సవ సంబరాలు లో మాట్లాడారు ముఖ్యమంత్రి తన ప్రసంగంలో గత ప్రభుత్వం ఎగ్గొట్టిన 7,625 కోట్ల రైతు బంధునిధులను తాము అధికారంలోకి వచ్చిన తరువాత చెల్లించామన్నారు. చెప్పిన విధంగానే మొదటి సంవత్సరంలోనే 21 వేల కోట్ల రూపాయలు రెండు లక్షల లోపు రుణాలను మాఫీ చేసి 2024 ఆగస్టు 15న రైతులను రుణ విముక్తులను చేసామనిగుర్తు చేశారు. గత ప్రభుత్వం వరి వేస్తే ఉరి వేసుకున్నట్లు అని వరిని కోనం అని తెగేసి చెప్పారని, అయితే తాము అధికారంలోకి వచ్చిన వెంటనే వరిని కొంటామని చెప్పడమే కాకుండా, సన్నధాన్యానికి 500 రూపాయలు బోనస్ ఇచ్చామని తెలిపారు. గత ప్రభుత్వం ఉద్యోగాల కోసం ఎలాంటి నోటిఫికేషన్ ఇవ్వలేదని, తాము అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలో నే 60 వేల ఉద్యోగాలు ఇచ్చామని ,రైతులకు గిట్టుబాటు ధర, బోనస్, సోలార్ పంప్ సెట్లు, మద్దతు ధర ఇచ్చిన ఘనత తమదేనని, ఒక సంవత్సరం లోనే వ్యవసాయంపై లక్షల 4 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసిన ప్రజా ప్రభుత్వం తమదని తెలిపారు. రైతులను రాజును చేయాలని, వ్యవసాయాన్ని పండగ చేయాలన్న లక్ష ్యంతోనే తాము పని చేస్తున్నామన్నారు. మహిళా సంక్షేమం లో భాగంగా ఉచిత ఆర్టీసీ ప్రయాణం ,మహిళలతో సోలార్ యూనిట్లు ఏర్పాటు, పారిశ్రామికంగా



వారిని పారి్ శామికవేత్తలను చేయాలన్న లక్ష ్యంతో హైదరాబాదులోని మెట్రో, ఇన్ఫోసిస్ పక్కన 150 ఎకరాలు స్థలం వారికి ఇచ్చామని, వారు తయారు చేసిన ఉత్పత్తులను ఇక్కడ అమ్ముకోవచ్చని తెలిపారు. 1000 కోట్ల రూపాయలతో బస్సులను కొనుగోలు చేసి ఆర్టీసీ అద్దెకు ఇచ్చే విధంగా మహిళా సంఘాలకు ఇచ్చామని, అమ్మ ఆదర్శ పాఠశాల పనులను, విద్యార్థుల యూనిఫామ్ కుట్టే ఏర్పాటు చేశామని, స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా పాఠశాల విద్యార్థులకు ఆహార వస్తువుల సరఫరా చేసే అవకాశాన్ని ఇచ్చామని తెలిపారు. తమ ప్రభుత్వ హయాంలోనే బహుళార్థసాధక ప్రాజెక్టు కట్టించామని, ఉచిత విద్యుత్ ఇచ్చామని, మద్దతు ధర కల్పించామని, రైతులకు వ్యవసాయ కూలీలకు మేలు చేసేవిధంగా రైతుల రుణమాఫీ కింద 21 వేల కోట్లు ఇచ్చామని , వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 12 వేల రూపాయలు సంవత్సరానికి ఇస్తున్నామని, గత ప్రభుత్వం అన్ని పథకాలను ఆపేసిందని తాము అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని చేపట్టామన్నారు. వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు మాట్లాడగా ,చందుపట్ల రైతు వేదిక నుండి జిల్లా కలెక్టర్ తో పాటు ,జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, ఆర్డీవో అశోక్ రెడ్డి, తహసిల్దార్ జహీరుద్దీన్, మాజీ ఎంపిటిసి సరిత, ఇంచార్జ్ వ్యవసాయ అధికారి జానిమియా, తదితరులు హాజరయ్యారు.

## రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సమస్యలు, ఎన్నికలు నిర్వహించడంలో విఫలం

**-గ్రామస్థాయిలో పార్టీ శాఖలను బలోపేతం చేయాలి**

**-సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సుదర్శన్**

*మిర్యాలగూడ, జూన్ 24 ప్రభాతవార్త*



రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సమస్యలు, ఎన్నికలు నిర్వహించడంలో పూర్తిగా విఫలమైందని సిపిఎం రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ పేర్కొన్నారు. మిర్యాలగూడ మండలం యాద్గార్‌పల్లిలోని ఎస్ ఎన్‌డిఫంక్షన్‌హాల్‌లో నిర్వహిస్తున్న సిపిఎం నియోజకవర్గస్థాయి రాజకీయ శిక్షణ తరగతులు ముగిశాయి. రెండో రోజుమంగళవారం పార్టీ నిర్మాణంపై సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డితో కలిసి అయన బోధించారు. మధ్నాహ్నం జాతీయ మహాసభల ముసాయిదా తీర్మానంపై రైతు సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శిటి.సాగర్ బోధించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయని, ఎర్రజెండాకార్యకర్తలు ఎన్నికలకు సిద్దంగా కావాలని పిలుపునిచ్చారు. గ్రామస్థాయిలో సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేయాలన్నారు. స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం పోరాటాలు చేయాలన్నారు. సమస్యలతో పాటు వర్గ పోరాటాలు చేయాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమానికి ప్రిన్సిపాల్‌గా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు వ్యవహరించగా సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు డబ్బీకార్ మల్లేష్, జిల్లా నాయకులు రవినాయక్, డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, బావండ్ల పాండు, శశిధర్‌రెడ్డి, వినోద్‌నాయక్, సీతారాములు, పోలేబోయిన వరలక్ష్మి, పరుశురాములు, రొండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్రపాలకునికి పంచామృత అభిషేకం

*హుజూర్‌నగర్ రూరల్,జూన్ 24 ,ప్రభాతవార్త:*



మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ ఆది వరాహ లక్ష్మీనృసింహ వేణుగోపాల స్వామి దివ్య క్షేత్రములో మంగళవారం క్షేత్రపాలకుడు శ్రీ ఆంజనేయ స్వామికి పంచామృత అభిషేకము ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామివారికి అర్చకులచే ఉదయం 108 తమల పాకులచే ఆకుపూజ, గంధ సింధూరము, పానకం, వడపప్పు, పండ్లు, నారికేళము, పులిహోర, వడమాల, ప్రసాద నివేదనలతో పూలదండ అలంకరణ సహిత పూజా కార్యక్రమం జరిపారు . భక్తులకు తీర్థ ప్రసాద వితరణ నిర్వహించారు .ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యరగాని గురవయ్య, ధర్మకర్తలు గంధం అంజయ్య, తిపిరిశెట్టి హరీష్ కుమార్, వేముల నరసింహారావు, కోలా కృష్ణ ప్రసాద్, పెనుబేల్లి హనుమంతరావు, మేరిగా కవిత, ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణ రావు, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారా చార్యులు, పి శ్రీనివాసచార్యులు, కొత్త ప్రవీణ్ కుమార్ గుప్తా,ఆలయ సిబ్బంది,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## సంత ఏర్పాటుకు మార్కెట్ యార్డ్ పరిశీలన

*మఠంపల్లి. జూన్ 24 ప్రభాతవార్త.*

మఠంపల్లి మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో సంతను ఏర్పాటు చేసేందుకు అధికారులు మంగళవారం మార్కెట్ యార్డ్ ను పరిశీలిం చారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహాయ సహకారాలతో మఠంపల్లి మార్కెట్ యార్డులో ప్రజా అభీష్టం మేరకు త్వరలో సంత ఏర్పాటు చేయనున్నట్లు మార్కెట్ కమిటీ చైర్మన్ రాధిక అరుణ్ కుమార్ దేశ్ముఖ్ తెలిపారు. అందుకు తగ్గట్టుగా ఏర్పాట్లను పరిశీలించేందుకు మార్కెట్ శాఖకు సంబంధించి హైదరాబాదు నుండి డి ఈ రవీందర్ రెడ్డి, ఎలక్ట్రికల్ డి ఈ సుదర్శన్ రెడ్డి వర్క్ ఇన్స్పెక్టర్లు మార్కెట్ యాడ్ సెక్రటరీ రఘుపతి రెడ్డి మార్కెట్ యార్డ్‌ను పరిశీలించారు ఇక్కడ సంత ఏర్పాటయితే మఠంపల్లి హుజూ ర్నగర్ మేళ్లచెరువు గరిడేపల్లి పాలకీడు ఆంధ్ర ప్రాంతంలోని తంగేడు ముత్యాలంపాడు దాచేపల్లి మండలాలకు ఉపయోగకరంగా ఉంటుందని మార్కెట్ కు ఆదాయ మార్గాలు ఏర్పడతాయని వారు తెలిపారు